JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

అక్టోబరు 2024



అంధకారమైన ప్రపంచములో
క్రీస్తు అయిన వెలుగు వ్యాపించుటకు లేచి

# ప్రకాశించండి!





# చిప్పలో ముత్యం

## అకుల, ప్రిస్కిల్ల

యవ్వనస్థులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు. చిప్పలో ముత్యం అనే శీర్షిక ద్వారా మిమ్మల్ని కలుసుకొనుట మిక్కిలి సంతోషం. ఈ నెల అకుల, ప్రిస్కిల్ల అనే దంపతుల గురించి మనము చూడబోవుచున్నాము.

### పరిచయం

- అకుల, ప్రిస్కిల్లను గురించి అపోస్తలులు 18:2,3 వాక్యములు పరిచయము చేయుచున్నవి.
- వీరిరువురు ఇటాలియానుంచి క్రొత్తదిగా కొరింథు పట్టణమునకు వచ్చిన దంపతులు.
- అకుల ఒక యూదుడు, భర్త భార్య ఇరువురు కలిసి గుడారము కుట్టు పనులు చేయువారు.

### పౌలుతో అకుల – ప్రిస్కిల్ల

- పౌలు కొరింథికి చేసిన రెండవ మిషనరీ ప్రయాణములో వీరిని కలుసుకొనెను.
- పౌలు కొరింథి పట్టణములో నుండిన కొద్ది రోజులు వారితో కలిసి గుడారము చేసే వృత్తిని చేయుచు వచ్చెను.
- పౌలు తమతో ఉండుటను సంతోషముగా తలంచి, పౌలువద్దనుండి యేసు క్రీస్తుని గురించి అనేక విషయములను తెలుసుకొని, ఇద్దరు యేసు కొరకు నిలబడుటకు ప్రారంభించారు.

### పరిచర్య బాటలో అకుల-ప్రిస్కిల్ల

- అకుల ప్రిస్కిల్ల ఒకే ఆత్మ కలిగిన వారిగా దేవునికి పరిచర్య చేశారు.
- క్రీస్తునందు సహ సేవకులుగా పరిచర్య చేశారు.
- అపొల్లో అనే దేవుని మనుష్యుడు ఆత్మలో అగ్ని కలిగినవాడిగా యేసయ్యాను బోధించినదానిని చూచి, భర్త భార్య ఇద్దరు వారిని అంగీకరించి యేసు క్రీస్తుని ఇంకా ధృఢముగా స్పష్టముగా అతనికి విశదపరచారు (అపో.18:26).
- ఒకరు దేవుని కొరకు లేచేటప్పుడు అసూయ చెందకుండా వారిని ఇంకా అధికముగా ప్రోత్సహించారు.
- పౌలు యొక్క ప్రాణముకొరకు తమ జీవమును సైతము ఇచ్చుటకు తెగించి దేవుని యొక్క సేవకునితో కలిసి యేసు కొరకు పనిచేశారు. (రోమా 16:3,4).

### మనము నేర్చుకొనవలసినది

- అకుల పేరు ఎక్కడెక్కడ వచ్చుచున్నదో అక్కడంతా ప్రిస్కిల్ల పేరు కూడ చేరివచ్చును.
- ఇరువురు ఏకీభవించి కుటుంబముగా పనిచేయుట మాత్రమే కాదు, యేసయ్య కొరకు కలిసి నిలబడ్డారు.
- ప్రభువు యొక్క ఇంటిని సంఘముగా మార్చి దేవుని నామమును హెచ్చించారు.
- మనము ఏమి వృత్తి చేసినను దేవుని సేవ చేయవలెనని మర్గదర్శకముగా జీవించారు.

**ప్రియమైన యవ్వనస్థులారా!**
**మీరు కూడా అకుల – ప్రిస్కిల్ల వలె**
**యేసయ్యతో కలిసి ఒకే ఆత్మ**
**కలిగినవారిగా**
**ఆయన కొరకు పనిచెయ్యండి!**



# ప్రధాన ద్వారము

## నాకు మిక్కిలి ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె),



**Isawa** అనే ఒక తెగ ప్రగలు Northern Nigeriaలో జీవించుచున్నారు. ఆ తెగకు చెందిన ఒక యవ్వనస్థుడు, ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి అనవసరమైన వస్తువులను సేకరించి, అందులో గల Plastic వస్తువులను అమ్మి ఆ ఆర్జనలో జీవించుచుండెను. ఒక రోజు ఒక ధనికుని ఇంటిలోనికి వెళ్లి వస్తువులను సేకరించేటప్పుడు ఈ ఇంటి యజమానుడు, ఇతనియొక్క మురికైన వస్త్రమును మురికైన పెద్ద Plastic సంచిని చూసి, "లోపలికి రావద్దు బయట నిలబడు, నీవంటి ముష్టివారు మా వంటి ధనికుల ఇంటికి రాకూడదు" అని మిక్కిలి కఠిణముగా మాట్లాడారు. మరుసటిరోజు తనయొక్క ఖరీదైన Diamond Watch ను పోగొట్టుకొని, వెదకి దొరకనందువలన మిక్కిలి కోపముతో ఉన్నారు.

ఆ సమయము మరలా ఆ ఇంటికి ఆ యవ్వనస్థుడు చెత్తను ఏరుకొనుటకు వెళ్ళెను. అప్పుడు ఆ ధనికుడు కోపముతో, "Gateకు బయట నిలబడు, లోపలికి రావద్దు, ముందుగానే నా యొక్క Diamond Watch కనబడుటలేదు అని కఠిణముగా మాట్లాడారు. మరుసటి రోజు ఆ యవ్వనస్థుడు ఆ ధనికుని ఇంటి తలువు పక్కన్న సంసయముతో నిలబడుటను చూసి యజమానుడు ఆ యవ్వనస్థుని చూచి 'ఏమి' అని అడిగినవెంటనే, తన చేతిలో ఉంచికొనియున్న Diamond Watchను చూపించి, ఇది మీదా? అని అడిగాడు. వెంటనే ఆ ధనికుడు, 'ఇది ఏమి, దీని యొక్క ఖరీదు ఎంత అని నీకు తెలియునా?' అని అడిగారు. అందుకు ఆ యవ్వనస్థుడు, "అదంతా నాకు తెలియదు, మీ ఇంటి చెత్తలోనుంచి దీనిని తీసుకున్నాను, "కాబట్టి మీ వద్ద ఇచ్చుటకు వచ్చాను" అన్నాడు. వెంటనే ఆయన, "ఇది మిక్కిలి ఖరీదైన Diamond Watch; దీనిని నీవే ఉంచుకొనియుంటే, అతి పెద్ద ధనవంతుడు అయి యుండవచ్చును కదా! ఎందుకు నీకు దానిని ఉంచుకొనవలెనన్న తలంపు రాలేదు?" అని అడిగారు. అందుకు ఆ యవ్వనస్థుడు, "నేను ఒక ISAWA, అనే యేసయ్య సంస్థకు చెందినవాడిని," అందువలన నాకు హక్కులేని యే వస్తువును నేను ఇష్టపడేదిలేదు, తీసుకునేది లేదు అన్నాడు. ఆ యవ్వనస్థునియొక్క ధృఢమైన మాటచేత ఆద ధనికుడి ఆశ్చర్యాన్నికి లోనయ్యాడు.

ప్రియమైన యవ్వన కుమారుడా, కుమార్తె! క్రీస్తు అనే వెలుగును వెంబడించుట మాత్రమే కాకుండా ఆ వెలుగును తనలోనుండి ప్రకాశింపజేయువాడే నిజమైన క్రీస్తును కలిగినవాడు. నేడు క్రీస్తుయొక్క వెలుగును ప్రపంచమంతట ప్రకాశించుటకు అంధకారమైన చీకటిలో వెలుగు ఇచ్చే ఇటువంటి సాక్ష్యము కలిగిన జీవితము జీవించే ISAWA వంటి యవ్వనస్థులు యేసయ్యకు అవసరము.

**యవ్వనస్థుడా! నీవు కూడ ప్రకాశించవలెను! నీలాగే పలువురు యవ్వనస్థులు లేచి ప్రకాశించుటకు ప్రయాసపడవలెను!**

క్రీస్తు పరిచర్యలో
**మోహన్ సి. లాజరస్**







"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి." (మత్తయి 5:16)

# నా సామర్థ్యము కాదు; దేవుని కృపయే !!



దక్షిణ తమిళనాడులో జన్మించి, ఆంగ్లమే చదవడము రాకుండా, మిక్కిలి ప్రయాసపడి నేర్చుకొని ఆంగ్లములో First Class Student అని Certificate తీసుకొని, నేడు కొన నాలుకమీద ఆంగ్లము మాట్లాడి అందరియొక్క మనస్సులోను చెరిగిపోని స్థానము సంపాదించుకొని వచ్చు సహోదరుడు, అజిత్ బీనోన్ వారియొక్క

ఆత్మీయతయైన ప్రత్యక్షవీక్షణ. రండి చూద్దాం !

## మీ కుటుంబమును గూర్చి చెప్పండి?

నేను తిరునల్వేలి జిల్లాలో గల యాకోబు పురములో శ్రీ.యోసేపు, శ్రీమతి. వలర్మది దంపతులకు కుమారునిగా జన్మించాను. నాకు 3 సహోదరులు ఉన్నారు. మాది ఒక క్రైస్తవ కుటుంబము అయినందువలన, నా అమ్మగారి యొక్క పెంపకము మరియు సలహా చొప్పున చిన్ననాటినుంచే ఆలయమునకు చక్కగా వెళ్ళివచ్చేవాడిని. కాని నాకు యేసయ్యకు ఎటువంటి సంబంధము లేదు.

## సూపర్... ఒక అందమైన కుటుంబము మీకు లభించింది. సరే మీ యొక్క చిన్నతనమును గురించి కూడా చెప్పండి?

నేను చిన్న నాటినుంచే TV మరియు ల్యాప్ టాపులో Game ఆట్లాడుటలో మిక్కిలి శ్రద్ధ కలిగినవాడిగా ఉన్నాను. ఇందువలన



నాకు 8వ తరగతి చదివేవరకు చదువులో శ్రద్ధ లేకుండా, ఏదో పాఠశాలకు వెళ్ళి వచ్చేవాడిని. 9వ తరగతి ప్రారంభించినప్పుడు నా యొక్క ఉపాధ్యాయుడు "ఎవరెవరు 9వ అతరగతిలో అన్ని సబ్జెక్టులలో విజయము సాధిస్తారో, వారు మాత్రమే 10వ తరగతికి వెళ్ళగలరు" అని చెప్పారు. దీనిని వినిన వెంటనే భయపడిపోయాను. నాకు ఆంగ్లము మరియు లెక్కలు సబ్జెక్టులు




చాలా కష్టమైనవి మరియు చదివితే కూడా అర్థం కాదు. ఆంగ్ల పాఠము అంటేనే ఒక ద్వేషముగానే ఉంటుంది. లెక్కలు, ఆంగ్లము రాదే; ఏమి చేసేది? అని తెలియకుండా ఉండేటప్పుడే యేసయ్యను వెదకుటకు ప్రారంభించాను. "యేసయ్యా మీరే నన్ను ఎలాగైన కాపాడాలి" అని ప్రార్థించాను. అంతేగాక, మా వీధిలో అద్భుత మేపల్ అనే అవ్వగారు అందరివద్దను ప్రేమగా మాట్లాడుటతోపాటు, విశ్వాసమైన మాటలను చెప్పేవారు. ఒక రోజు వారు నన్ను గురించి విచారించినప్పుడు, నేను నా యొక్క సమస్యలను చెప్పాను. అప్పుడు వారు; 'తమ్ముడు నీవు ఒక సారి వ్రాయుట, పది సార్లు చదువుటకు సమానము' అని నాకు ఒక రోజు సలహాను ఇచ్చారు. అనగా చదివినదానిని ఒక సారి వ్రాసి చూసుకొనవలెను అని చెప్పారు. నా కొరకు ఎడతెగక ప్రార్థించారు.

## యేసయ్యను వెదకుటకు ప్రారంభించి, ప్రార్థించి సలహాను పొందుకొనిన తరువాత ఏమి వ్యత్యాసము కలిగినది?


ఆంగ్లము నాకు బొత్తిగా రానందువలన, వ్రాసి వ్రాసి చూసి కంఠస్థము చేసి అలాగే వెళ్ళి పరీక్ష వ్రాసేవాడిని. కొన్ని పదాలు నేను చదువుటకే తెలియదు. అలా మిక్కిలి కష్టపడి చదివి చాలా spelling Mistakeks వచ్చును. నాకు ఎప్పుడైతే పరీక్ష ఉంటుందే, అప్పుడంతా అద్భుత మేంబల్ అవ్వగారి వద్ద చెప్పి ప్రార్థించుకునే వాడిని. కొద్ది రోజులలో నేను Game ఆట్లాడుటను, టీవీ చూసేదానిని పూర్తిగా ఆపివేసాను. గ్రంథమును చదువుటకు ప్రారంభించాను. గ్రంథమును చదివే కొలది నాకు ఒక నమ్మకము కలుగుటకు ప్రారంభించింది. అంతవరకు "నేను చదువుటకు అవుతుందా? నా జీవితము అంతేనా? పదవ తరగతి నేను విజయము సాధిస్తానా? మన యొక్క భవిష్యత్తు ఎలాగుండునో?" అని అంతే ఆలోచించిన రోజులున్నవి. కాని నాలో ఉండిన తగ్గింపు తత్త్వము ప్రభువు మార్చి నాకు ఒక సంపూర్ణ విడుదలననుగ్రహించారు. నేను 10వ తరగతిలో 371 మార్కులు తీసుకొని విజయము సాధించుటతో పాటు 11వ తరగతి చదివి, 12వ తరగతిలో 312 మార్కులు పొందుకొని విజయమును సాధించాను ఇది నా ద్వారా కలిగినది కాదు; అన్ని దేవుని యొక్క కృపయే!!



## ఒకే... మీరు మిక్కిలి కష్టపడి చదివి పాఠశాలలో విజయమును పొందుకున్నారు. మీ యొక్క కళాశాల చదువును గురించి కొంచెం చెప్పండి?

12వ తరగతి ముగించి చెన్నైలో గల ఒక విశ్వవిద్యాలయములో BBA Aviation management చేరుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. ఈ కళాశాలలో చేరవలెనంటే 50% మార్కులు సాధించి యుండవలెను. నాకు 52% మార్కులను ఆ కళాశాలలో చేరుటకు దేవుడు సహాయము చేశారు. 'నేను నిన్ను మంచి స్థలములోనుంచెదను' అని నాకు దేవుడు ఇచ్చిన దర్శనమును విశ్వసించి, పెద్ద విశ్వవిద్యాలయములో ఈ కోర్సును తీసుకున్నాను. కాని ఇక్కడ తమిళ్ తప్ప అన్ని పాఠములు






ఆంగ్లములోనే చదవవలెను. ఆంగ్లములో మాట్లాడవలెను అందరు చెప్పారు. ఈ కళాశాలలో చదవాలంటే ఒకటిన్నర లక్షలు fees కట్టి చదవవలెను అన్నదానిచేత నా తల్లిదండ్రులు, “నీ వల్ల అవుతుందా” అని నా వద్ద అడిగారు. అప్పుడు నేను “యేసయ్య దర్శనములో చెప్పినదానిని ఖచ్చితముగా నెరవేర్చును. ఎలాగైన కష్టపడి చదివి ముగిస్తాను” అని చెప్పినందువలన. నా తల్లిదండ్రులు Fees చెల్లించి కళాశాలకు పంపించారు. మొదాటి 3,4 నెలలు మిక్కిలి కష్టపడ్డాను. ఆంగ్లము నాకు బొత్తిగా తెలియలేదు. నా తరగతిలో అందరు ఆంగ్లములోనే మాట్లాడేవారు. నాకు మాత్రము ఆంగ్లము మాట్లాడుటకో, చదువుటకో రాదు. నేను స్నేహితుల మధ్యలో ఆంగ్లములో ఏదైన మాట్లాడుటకు ప్రయత్నించి మాట్లాడినను, కిండల్ చేసేవారు. అప్పుడంతా మిక్కిలి మనస్సు విరిగిపోయిన పరిస్థితిలో, రాత్రిలో Roomలో వచ్చి యేసయ్య వద్ద అడిగి ప్రార్థించేవాడిని. 6 నెలల తరువాత్త first సెమిస్టర్ పరీక్ష ప్రారంభమవుతుండటముతో నేను దాని కొరకు మిక్కిలి ప్రయాసపడ్డాను.



## సరి... ఆంగ్లము చదువుటకు ప్రయాసపడిన మీరు, పరీక్షను ఎలా ఎదుర్కొన్నారు? అన్ని పరీక్షలలో విజయం సాధించారా?

నేను పరీక్షను ఎలా ఎదుర్కొనుట అని కలతతో ఉండినప్పుడు, నా యొక్క తండ్రిగారు ESV ఆంగ్ల బైబిల్ తీసుకొని చదవమన్నారు. అది అందరు అర్థము చేసుకునే స్థాయికి మిక్కిలి సులభముగా ఉండును అనేదాని వలన నేను ఆ బైబిలును తీసి ఇచ్చారు. కాని దానిని కూడా నేను చదివి అర్థం చేసుకోలేక పోయాను. అప్పుడు ఒక రోజు ప్రార్థించి వచ్చేటప్పుడు, google translate app ద్వారా నేర్చుకొనవచ్చును అనే సలహాను దేవుడు ఇచ్చారు. అలాగే నేర్చుకొనుటకు ప్రారంభించాను. మొదటి 3, 4 నెలలు Grammar class, Youtube, న్యూస్ పేపర్ అనే ఆంగ్లము నేర్చుకొనుటకు చాలా ప్రయత్నాలు చేశాను. కాని నాకు ఏదీ అర్థం కాలేదు. అందువలన మిక్కిలి మనస్సు విరిగి ప్రభువు సన్నిధిలో ఏడ్చి, లేఖనము తీసి మొదటగా, ఆదియందు దేవుడు ఆకాశమును భూమిని సృజించెను (In the beginning, God created the heavens and the earth) చిన్న చిన్న వాక్యములను చదువుటకు ప్రారంభించాను. అప్పుడే grammar అంటే ఏమిటి అని తెలియుటకు ప్రారంభించింది. నిజము చెప్పాలంటే, బైబిలు చదివే నేను basic grammar నేర్చుకొన్నాను. అంతేగాక ఆంగ్లములో మాట్లాడే మంచి స్నేహితులను దేవుడు నాకు అనుగ్రహించారు. వారు ఆంగ్లములో మాట్లాడుటను విని విని కొంచెం కొంచెముగా నేర్చుకొనుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. మొదటి సెమిస్టరులో అన్ని తెలిసికూడా పరీక్ష వ్రాయలేదు. నాకు తెలిసినదానిని కఠిణముగా చదివి దానిని కంఠస్థము చేసి వ్రాసి విజయము సాధించాను. ఒక పాఠము మాత్రము arrear వచ్చినది. దానిని తరువాతి సెమిస్టరులో వ్రాసి విజయమును పొందుకున్నాను.

## సూపర్... ఎంతో ప్రయాసపడి ఆంగ్లము నేర్చుకొని మీ యొక్క కళాశాల చదువును చదివారు... ఇప్పుడు ఏమి చేస్తున్నారు?

ఆంగ్లము తెలియని నేను, యేసయ్య చెప్పారు అనే ఒకే కారణముచేత ఆ పాఠమును తీసి చదివాను. (Page No.07) చివరి semesterలో Air Ticketing and fare construction అనే పాఠములో centum తీయుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. యేసయ్య నాకు జ్ఞానము నిచ్చి ఆశీర్వదించి First Class Student అనే Certificate తీసుకొని, మంచి పేరుతో 2021వ సంవత్సరము నా యొక్క కళాశాల చదువును ముగించుటకు సహాయము చేశారు. చదివి

ముగించి ఆరు నెలలు ఏ పని లేకుండా అనేక ఇంటర్వ్యూలలో కలుసుకొన్నాను. అన్ని రౌండ్లలోను అర్హత సాధించేవాడిని. కాని చివరిలో ఏదో ఒక తప్పు చేసి అందులో ఎంపిక కాకుండా బయటకు వచ్చేవాడిని. యేసయ్య వద్ద, "మీరే ఈ కోర్సును తీసుకొని చదవమన్నారు, నేను చదివాను నేను చదివిన చదువుకు తగిన ఉద్యోగము లేదంటే కూడా, ఏదైన ఒక చిన్న ఉద్యోగము ఇవ్వండి" అని ప్రార్థించాను. ఏడవ నెల ఒక ఇంటర్వ్యూలలో కలుసుకొని అందులో నేను ఎంపిక అయ్యాను. నేను ఏ కోర్సు తీసి చదివానో దానికి తగినట్లుగా చెన్నై ఎయిర్ పోర్టులో ఉద్యోగము లభించినది. ప్రస్తుతము నేను చెన్నై International ఎయిర్ పోర్టులో customer service executiveగ ఉద్యోగము చేస్తున్నాను. ప్రభువు నాకు వాగ్దానము చేసినట్లుగానేను నేడు ఉన్నత స్థాయిలో ఉండే అధికారులు, విదేశీయులు, ఇతర రాష్ట్ర అధికారులు మరియు క్రికెట్ సినిమా ప్రముఖులతో ఆంగ్లములో మాట్లాడు స్థాయికి అనేక వేల మధ్యలో నన్ను మిక్కిలి హెచ్చించి యుంచారు.




## సూపర్... ప్రారంభములో యేసయ్యకు మీకు సంబంధమే లేకుండా ఉన్నారు, ఇప్పుడు మిమ్మల్ని హెచ్చించిన దేవుడిని ఎలా తలంచి చూచుచున్నారు?

నేను అప్పుడప్పుడు లేఖనము చదివి, ప్రార్థించి, సంఘమునకు వెళ్ళి వచ్చినను, 12వ తరగతి చదువుచున్నప్పుడే యేసయ్యను స్వంత రక్షకునిగా అంగీకరించి యేసయ్యకు నన్ను పూర్తిగా అప్పగించుకున్నాను. దేవునికి అప్పగించుకొనిన రోజు మొదలుకొని దేవుడు మీద మిక్కిలి ప్రేమ, వైరాఖ్యము నాకు కలిగినది. నాటి నుంచి దేవుడు అనేక దర్శనములను ఇచ్చి నా యొక్క విశ్వాసమును బలపరచారు. నా పాఠశాల ప్రాయములో నన్ను చక్కగా నడిపించి విజయముతో ముగించుటకు సహాయము చేశారు. నేను కళాశాలలో చదివేటప్పుడే నా యొక్క స్నేహితులు పలు పాపపు అలవాట్లకు బానిసగా ఉన్నారు. కాని యేసయ్య నన్ను అందులోనుంచి తొలగించి కాపాడి నడిపించారు. ఎటువంటి ఒక పాప కార్యములలోను నన్ను బాగస్వామ్య పరచుకోకుండా నా యొక్క జీవితమును అప్పగించుకొనినందువలన ప్రభువు నన్ను అన్ని కీడులకు తొలగించి కాపాడి నడిపించుచు తన యొక్క చిత్తమును నా యొక్క జీవితములో నెరవేర్చారు. వాటినంత తలంచుకొని నేను ప్రతిరోజు దేవుడిని స్తుతించుచున్నాను.

## సరే బ్రదర్... యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

మొదటగా, అప్పగించుకొనుట ఉండవలెను. ఏదో అవసరతకొరకు మాత్రము యేసయ్యను వెదకకుండ, ప్రతిరోజు ఆయనతో సంబంధము కలిగియుండవలెను. మనకు ఏమి అవసరము అనేదానిని ఆయన మనము జన్మించుటకు ముందుగానే తెలుసుకొనియుండారు. కాబట్టి మనము అడుగునప్పుడే ఆయన ప్రత్యుత్తరమిచ్చును.

రెండవదిగా, దేవునికి తెలియజేయవలెను. నాకు ఆంగ్లము రాలేదు అని ఆయనకు తెలియజేశాను. ప్రభువు నేడు విదేశీయులతో సరళముగా ఆంగ్లము మాట్లాడే స్థాయికి నాకు జ్ఞానమునిచ్చారు.

మూడవదిగా, దేవుని చిత్తమును ఎరిగి అందుకు మనలను అప్పగించుకొని, అందుకు తగినవిధముగా ప్రయాసపడి పనిచేసేటప్పుడు ఎంత పెద్ద కొండగా ఉండినను దానిని చేసి ముగించి మిమ్మల్ని అన్నింటిలోను శ్రేష్ఠముగా ఉంచును.

**ప్రియమైన యవ్వనస్థులారా! సహోదరుడు అజిత్, దేవునికి తనను అప్పగించుకొని, తన యొక్క లోపాన్ని దేవునికి తెలియజేసి, దేవుని చిత్తమునకు అప్పగించుకొనినందువలన, నేడు ప్రభువు ఆయనను ప్రకాశింపజేసియున్నాడు. నేడు మీరు కూడా నా వల్ల ప్రకాశించుటకు కాలేదే అని సొమ్మసిల్లిపోయియున్నారా? మీ యొక్క సమస్యలను దేవునికి తెలియజేయండి. దేవుని మిమ్మల్ని కూడా ఆయన వలె ప్రకాశింపజేయును!!**

Heart Beat

# ఆపదకు ఆశపడకు!



నేను Bsc కళాశాల చదువును చదివి ముగించియున్నాను, చిన్ననాటి నుంచే మా మామ గారి మీద నాకు, నా మీద ఆయనకు ప్రేమ కలిగినది. ఆయన నేను నిన్ను వివాహము చేసుకుంటాను, మనము సంతోషముగా జీవించుదాము అని ఆశ చూపించి ఆయన వలలో చిక్కుబడునట్లు చేసియున్నారు. అందువలన నా కల బాట అయిన ఉపాధ్యాయ వృత్తిని దూరము చేసుకొని పూర్తిగా నా మామ గారే నా ప్రపంచము అని జీవించాను. కాని నా మామ గారితో చదివిన తోటి విద్యార్థిని యొక్క చెల్లెలిని ప్రేమిస్తూ వచ్చారు. అది నాకు, నా కుటుంబమునకు తెలియదు, 6 నెలలకు ముందు వారు ఇద్దరు వివాహము చేసుకొని సంతోషముగా ఉన్నారు. కాని నేను ఆయనను మరచిపోలేకపోవుచున్నాను. ఇంకా నేను ఆయనను వివాహము చేసుకొనుటకు వేచియున్నాను. ఆయన నేను నిన్ను రెండవసారిగా వివాహము చేసుకుంటాను అని చెప్పియున్నారు. నేను ఏమి చేసేది? – కార్తికా, కర్ణాటక.

ప్రియమైన సహోదరి కార్తికా, మీ యొక్క పరిస్థితి నాకు బాగ అర్థమగుచున్నది. ఒక వైపు ప్రేమించినవారిని కోల్పోయామే అనే చింత; మరో వైపు ఇలా ఆశ చూపించి ద్రోహము చేసారే అనే కోపము, దుఃఖము మీ యొక్క హృదయమును గట్టిగా పట్టుకొనియుండుటను నేను అర్థం చేసుకొనగలుగుచున్నాను.



కార్తీకా, మీ యొక్క జీవితములో, సంభవించిన ఏమార్పు, ద్రోహము మీ యొక్క హృదయమును విరిచివేసినందువలన మీరు పతనంయొక్క అంచువరకు వెళ్ళియుండవచ్చును. కాని ఆ యొక్క సొమ్మసిల్లు మరియు తప్పుడైన మరియు విపరీతమైన నిర్ణయములను తీసుకొనుటకు మిమ్మల్ని అధిమివేయకూడదు. వివాహము అయిన ఒకరిని మీరు తలంచుకొనుట, వివాహము చేసుకొనవలెనని కోరుట మిక్కిలి తప్పుడైన చర్య. ఆ తలంపును మీరు ఎదగనిచ్చినట్లయితే మిక్కిలి ఆపదగా మారిపోవును. ఇంకా ఏ వ్యక్తి అయితే మిమ్మల్ని ప్రేమించి ఏమార్చారో అదే వ్యక్తి మిమ్మల్ని రెండవసారి వివాహము చేసుకుంటాను అని చెప్పుట మిక్కిలి మోసమైన చర్య. అది వివాహము చేసుకొన్న ఆయన భార్యకు ఆయన చేస్తున్న ద్రోహము.

కాబట్టి ఇటువంటి కీడైన చర్యలకు ఏ రోజు కూడ సహకరించకూడదు, కాని ఈ పతనములోను, దుఃఖములోను సొమ్మసిల్లిపోకుండా మరలా బయటికి వచ్చుటకు మార్గము కలదు. చిన్న వయస్సులోనే ఇతనినే వివాహము చేసుకొనవలెనని కన్న కలల కోట విరిగిపోయినదే అని ఆలోచించకుండా, మీకు ఒక అందమైన జీవితము కలదు అని నమ్మకముతో ఒక క్రొత్త ప్రయాణమును ప్రారంభించవచ్చునే! కార్తీకా, మీరు లేచుట, క్రింద పడియుండుట మీ చేతిలోనే ఉన్నది.

## దీని నుంచి లేచుటకు ఏమి చేయవలెను?

- మరచిపోవలసిన విషయమును మరచి తీరవలసినదే.
- మీ యొక్క మామ ఇప్పుడు ఇంకొక అమ్మాయి యొక్క భర్త ఆయనను తలంచుకొనుట, ఆయన తలంపుగ ఉండుట, పద్ధతిగా లేని చర్య. ఇది మన యొక్క సాంప్రదాయమునకు, ఆచరణకు సరిపడదు.
- మీ యొక్క మామగారిని సంప్రదించుటకు ఆపుకొనవచ్చును. దానితో పాటు ఆయన గుర్తుగా ఉండే ఏ వస్తువును కూడా ఉంచుకొనకండి.
- ప్రస్తుతము మీ యొక్క వివాహమును గురించి ఆలోచించవచ్చును. మీ యొక్క కల సగముగానే ఆగిపోయిన ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించుటకు ప్రయత్నము చెయ్యండి. మీ యొక్క మనస్సు ఉపాధ్యాయవృత్తి మీద తిరుగునప్పుడు పాత విషయములను గురించి ఆలోచించ కుండా ఉండుటకు అవకాశము కలదు.
- ఎవరికి తెలియును, మీరు ఉపాధ్యాయ వృత్తిని ముగించి ఒక మంచి ఉపాధ్యాయ బిరుదు పొందుకొనే ఉన్నత స్థాయికి కూడ వెళ్ళవచ్చును.

## ఒక వేళ లేచుటకు తప్పిపోయినట్లయితే...

- మామగారి ఆలోచనతో మరలా ఆయనను కలుసుకొనుటకు ప్రయత్నించవచ్చును. వివాహము అయిన వ్యక్తితో గల ఈ సంబంధము, కాలక్రమేణా అక్రమసంబంధముగా మార వచ్చును.
- ఆయన మిమ్మల్ని వివాహము చేసుకొంటాను అని చెప్పుట, మీమీద గల ప్రేమతో కాదు, అది ఒక తప్పుడైన కోరిక అనే కోరికను అర్థం చేసుకొనవలెను.
- అలా చేసినట్లయితేనే, తాను కట్టుకున్న భార్యకు తాను చేసే పెద్ద ద్రోహము. మీ ద్వారా ఆ అమ్మాయి యొక్క జీవితము కూడా నాశనమగును.
- కాని మీ మామగారు మిమ్మల్ని మాత్రమే చివరి వరకు ప్రేమించును, ఎడబాయడు, వదిలిదూరమయిపోడు అని ఎటువంటి ఉత్తరవాదము లేదు.
- దీని వలన ఒక వైపు అవమానము, మరో వైపు తప్పుడైన అమ్మాయి అని పేరు వచ్చే అవకాశము కలదు. చివరికి ఇటువంటి ఒక అవకాశము అవసరమా? అని మీరు తప్పుడైన నిర్ణయమునకు వెళ్ళుటకు అవకాశము కలదు.

**కాబట్టి ఆలోచించి ఆచరించండి. మరలా మరలా మామను గురించి తప్పుడు తలంపు మిమ్మల్ని బాధించకుండా త్వరగా సరైన నిర్ణయమును తీసుకొని ముందుకు వెళ్ళుటకు అడుగులువెయ్యండి.**

కార్తీకా, ఈ ఇరుకైన ద్వారము గుండా వెళ్ళుటవలన ఖచ్చితముగా మీకు మంచి వివాహజీవితము ఉన్నది. ఈ పరిస్థితిలో క్రొత్త ఫలితమునిచ్చి సరైన నిర్ణయమును తీసుకొనుటకు యేసు సహాయము చేయును. మీరు యేసయ్యను విశ్వసించునప్పుడు మీ జీవితములో పెద్ద కార్యమును చేయుటకు ఆయనద్వారా అవుతుంది!

"నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామెతలు. 4:23)

# దానియేలు ప్రార్థన



లేఖనములో దానియేలు, ఒక ముఖ్యమైన కార్యమును అనగా తన యొక్క ప్రజలు, బానిసత్వములోనుండి విడుదలపొందుకొనవలెనని దేవుని వద్ద ప్రార్థన చేశారు. దానియేలు దేవుని సన్నిధిలో వేచియుండి ప్రార్థించిన ప్రార్థన, ఆ ప్రార్థనకు తగిన సమాధానమును ఆయన ప్రభువు వద్దనుండి పొందుకొనిన విధమును, లేఖనములో వ్రాయబడియున్నది (దానియేలు 9:2,3,20).

దానియేలు యొక్క ప్రార్థనను గురించి దానికి తగిన సమాధానమును గురించి తెలుసుకొనుటకు ముందుగా, ఈ నెల దానియేలును గురించి కొన్ని విషయములను మనము తెలుసుకుందాం.

## దానియేలు యొక్క సంకల్పం



బబులోను దేశముయొక్క రాజైనటువంటి నెబుకద్నెజరు అనే వ్యక్తి యెరూషలేము మీద దండెత్తి దానిని జయించి, అగ్నిచేత కాల్చివేసి, అక్కడున్నటువంటి ప్రత్యేకమైన, అందమైన, జ్ఞానముకలిగిన, బుద్ధిమంతులుగా ఉండినటువంటి కొంతమంది యవ్వనస్థులను, తన యొక్క దేశములో శిక్షణనిచ్చి, తన యొక్క రాజ్యములో వారిని ఉపయోగించవలెనని, తన దేశమునకు వారిని బానిసలుగా తీసుకొనిపోయేను. ఆ బానిసలలో దానియేలు ఒకరు. యెరూషలేము నుంచి దానియేలు బబులోనుకు కొనిపోబడినప్పుడు, అతనికి 18 వయస్సు ఉండవచ్చును అని వేద పండితులు చెప్పుచున్నారు.

కాని దానియేలు, ప్రభువు వద్ద ప్రశ్న అడగలేదు. పరాయి దేశములో జీవించిన దానియేలుకు ఒక సంకల్పం ఉండేది. దానియేలు, రాజు యొక్క భోజనముచేతను ఆయన త్రాగే ద్రాక్షరసముచేత తనను అపవిత్రపరచుకొనకుండా, తన హృదయములో నిర్ణయించుకొని, తనను అపవిత్రపరచుకొనకూడదు అని తన యొక్క హృదయములో నిర్ణయించుకొని, తనను అపవిత్రపరచుకొనకుండ ప్రధానుల నాయకుని వద్ద వేడుకొనెను (దానియేలు. 1:8).

దానియేలుతో కూడ ప్రభువు ఉండినందువలన, ప్రభువు యొక్క ప్రసన్నతను దానియేలు గ్రహించినందువలన ఆహారము విషయములోను ఆయన మిక్కిలి ధృఢముగా ఉండెను. 'నన్ను నేను అపవిత్రపరచుకొనను' అని 'దేవుని నేను దుఃఖపరచుటలేదు' అని, తన హృదయములో ధృఢముగా నిర్ణయించుకొనెను.

## దానియేలు యొక్క ముమ్మారు ప్రార్థన

దానియేలు ప్రతిరోజు మూడు వేళల ప్రభువుకు ముందుకు మోకరిల్లి ప్రార్థన చేసి, స్తోత్రము చెల్లించెను. (దానియేలు 6:10). ప్రతిరోజు ముమ్మారు ప్రార్థన చేసే ఒక



అద్భుతమైన అలవాటును దానియేలు తన యవ్వన ప్రాయమునుంచి అనుసరించారు. 'సమయము దొరుకునప్పుడంతా ప్రార్థన చేస్తాను' అని చెప్పకుండా, ప్రతిరోజు ముమ్మారు తగిన సమయమందు కిటికీలను తెరచి, యెరూషలేమును చూచి ప్రార్థన చేయుట, దానియేలుకు ఒక అలవాటుగా ఉండేది. ఆ ప్రార్థనను ఆయన వదలనేలేదు. తనను అపవిత్రపరచుకొనకుండా తన హృదయమును కాచుకొనుటలో నిర్ణయము ప్రతిరోజు ప్రార్థనలో ఒక పద్ధతి దానియేలులో కనబడినది.

## దానియేలు యొక్క విశ్వాస ప్రార్థన



దానియేలులో ఒక విశ్వాసము వేళ్ళూని యుండినది. అదేమనగా సింహపు గుహలో తాను వేయబడినప్పుడు సింహపు యొక్క నోటిని ప్రభువు మూసివేయును అనే ఒక విశ్వాసము దానియేలులో ఉండినదానిని లేఖనములో మనము చదువుచున్నాము. (దాని. 6:23).

దానియేలులోనుండిన విశ్వాసము వలే. ప్రార్థించే దేవుని పిల్లలైనటువంటి మనలోను, సాతానును మనము ఎదిరించి ప్రార్థించినను. విగ్రహ ఆత్మలను ఎదిరించి ప్రార్థన చేసినను వాటి ద్వారా మనకు కీడుచేయుటకు కుదరదు అనే విశ్వాసము ఉండవలెను. కారణం, లోకములో ఉండే సాతానుకన్నా మనతో ఉండే ప్రభువు మహా గొప్పవారు.

## దానియేలు యొక్క విశ్వాస ప్రార్థన



దానియేలు వ్యక్తిగతముగా ప్రార్థించే ఒక మనిషే! అదే సమయమునందు, యెరూషలేములోనుంచి తీసుకురాబడిన షద్రకు, మేషాకు, అబేద్నెగో అనే యవ్వనస్థులు దానియేలుతో కూడ చేరి ప్రార్థించే అలవాటు కలవారిగా ఉన్నారు రాజుగారి స్వప్నమునకు అర్థము చెప్పవలసిన ఒక తప్పని పరిస్థితి ఏర్పడినప్పుడు దానియేలు తన స్నేహితులతో కలిసి ప్రార్థించిన ఆ రాత్రిపూటనే, స్వప్నముకైన అర్థము బహిర్గతము చేయబడినది. ప్రభువు దానియేలుకు విషయమును తెలియజేసి ఆయనకు ఒక పెద్ద విజయమును అనుగ్రహించినదానిని మనము లేఖనములో చూచుచున్నాము. (దానియేలు. 2:17-19).

దానియేలు ప్రార్థన స్నేహితులు ఉండినట్లుగానే మీతో కలిసి దేశముకొరకు ప్రజల కొరకు ప్రార్థించేవారిని మీరు ఏర్పరచుకొనవలెను. మీతో కలిసి ఆత్మలో ప్రార్థించే వారిని మీరు చేర్చుకొనవలెను.

**ప్రియమైన యవ్వనస్థులారా! దానియేలు ముమ్మారు ప్రార్థించినందువలన తనను అపవిత్రపరచుకొనకుండా చూచుకొనెను. ప్రార్థన స్నేహితులను ఏర్పరచుకొనెను మీరు కూడ ఒక ప్రార్థన బృందములో చేరి కలిసి ప్రార్థించునప్పుడు, దానియేలు వలె శక్తివంతముగా ఒక మంచి ప్రార్థన వీరునిగా, వీరురాలిగా లేచుటకు అవుతుంది! ఆమెన్!!**

# నైజముగా నరకం!

భాగం – 7

Hello Friends, మనలను నరకమునకు తీసుకొనివెళ్లుటకు సాతాను పరిచే వలలను గురించి గడచిన కొద్ది నెలలుగా చూస్తున్నాము. గడచిన నెల జలముచేతను ఆత్మచేతను జన్మించుటను గురించి స్పష్టము తెలుసుకున్నాము. ఈ నెల సాతాను పరిచే ఇంకొక వలయైనటువంటి భయమును గురించి తెలుసుకొనబోవుచున్నాము.

## భయం

'భయం' ఈ మాటను చదివిన వెంటనే ఎందుకు రచ్చ అని మాట్లాడకుండా తరువాత page వెళ్లిపోదాము అని తలంచు చున్నారా?? ధైర్యముగా చదవండి మీ lifeలో గొప్ప change కలుగును. భయం ఒక పాపము అని లేఖనము చెప్పుచున్నది. ప్రతి ఒక్కరి ఒక్కొక్క రకమైన భయము కలుగును. కొందరికి ఒంటరిగా ఉంటే భయం, చీకటిని చూస్తే భయం, height చూస్తే భయం, రక్తమును చూస్తే భయం, suddenగా బలముగా sound వింటే భయం, family member ఎవరైన timeకి ఇంటికి రాలేదంటే భయం, నీడను చూస్తె భయం, అకస్మాత్తుగా ఎవరైన మనలను ముట్టుకుంటే భయం, ఇంకా కొందరికి చదువును గురించి, examను గురించి, వివాహ జీవితములోఈ ప్రవేశించుట గురించి, పిల్లలను గురించి, భవిష్యత్తును గురించి, మనుష్యులను గురించి, కొందరికి మరణ భయం; travel accident అయిపోతుందో అనే భయం. ఇలా విషయములను చెప్పుకుంటూ వెళ్ళవచ్చును.



మనము ఎదురుచూడనిదొకడి అకస్మాత్తుగా జరిగేటప్పుడు మనకు భయము కలుగుతుంది. మనము జీవిస్తున్న ఈ అంత్యకాలములో మనము వినుచున్నటువంటి సంఘటనలు అంతా మనము భయమునిచ్చేదానిగానే ఉన్నది. యుద్ధం, కరువు, తెగుళ్ళు అని అంత్యకాల సూచనలు జరుగుతూనే ఉన్నవి. ఇక లోకమంతట మనలను భయపరచే విషయములు జరుగుతూనే ఉంటుంది. కాని వీటినన్నిటిని చూసి మనము భయపడకూడదు అని యేసు చెప్పుచున్నాడు. యుద్ధములు, కలహములు గురించి మీరు వినునప్పుడు భయపడకుడి. (లూకా 21:9).

## ఎవరికి భయపడకూడదు?

లేఖనము చెప్పుచున్నది " దేహమును చంపిన తరువాత మరేమియు చేయనేరని వారికి భయపడకుడి." అని (లూకా 12:4). అనగా మనుష్యులకు భయపడకూడదు. మనలో అనేకులకు కొన్ని విషయములను చేయునప్పుడు అది సరైనదిగా ఉండినను, ఇతరులు మనలను గురించి ఏమి తలంచుకొందురో అనే భయము ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు, క్రైస్తవులైనటువంటి మనము క్రొత్త స్థలములలో ఇతరులకు సువార్తను ప్రకటించుటకు సంకోచించుచున్నాము. దీనికి కారణము ఇతరులు మనలను గురించి ఏమి అనుకొనెదరు లేద ఏమైన చేస్తారో అనే భయం. ఇలా మనుష్యులకు భయపడే భయం ఉరి వచ్చును (సామెతలు. 29:25) అని లేఖనము చెప్పుచున్నది. మనుష్యులకు భయం

కలుగుట సహజమైన ఒక విషయము. కాని ఆ భయములోనే నిలిచియుండుటయే ఆపద. ఇది మనలను అనేక పాపములను చేయించును. చూడండి లేఖనములో,

▸ సౌలు రాజు ప్రజలకు భయపడి వారి మాటలను విని పాపము చేశారు. (1 సమూయేలు. 15:24).

▸ అదే సౌలులో ధనస్సు వీరులకు భయపడి తన ప్రాణమును కాపాడుకొనెను. (1 సమూయేలు 10:34).

▸ కొండమీద దృశ్యములను చూసి పేతురు భయపడినందువలన మాట్లాడునది ఏమి అని తెలియకుండా మాట్లాడు. (మార్కు 9:6).

▸ అదే పేతురు తనను చంపివేసెదరు అని ప్రాణమునకు భయపడి యేసయ్యను తృణీకరించెను. (మత్తయి. 26:60-74).

భయం అపవాది వద్ద నుంచి వచ్చును. అన్ని భయమునకు వెనుక సాతాను క్రియ చేయుచున్నాడు. భయం మనకు వేదనను కలిగించును. (యోహాను 4:18). భయమును నిద్రను చెరిపివేయును, శారీరక ఆరోగ్యమును చెరిపివేయును, కుటుంబ సంతోషమును ప్రభావితము చేయును, చదువును ప్రభావితము చేయును, ఉద్యోగమును ప్రభావితము చేయును, మొత్తములో మన జీవితము మొత్తమును ప్రభావితము చేయును.

కాబట్టి మన యొక్క శత్రువైనటువంటి సాతానైనవాడు ఏదో ఒక విధముగా మన యొక్క జీవితములో భయమును తీసుకొని వచ్చి మనలను అణచివేయగోరుచున్నాడు. భయం మనము ఈ భూమిలో జీవించునప్పుడు మాత్రము మనకు బాధింపును తీసుకొని రాదు. మనము మరణించిన తరువాత కూడా మనకు బాధింపును తీసుకొని వచ్చును. అనగా పరలోక భాగ్యమును అడ్డగించును, " భయపడువారు రెండవ మరణమైనటువంటి అగ్ని గంధకము మండే కడలిలో పాలుపొందెదరు" అని లేఖనము చెప్పుచున్నది. (ప్రకటన. 21:8).



## లేఖనము ఇచ్చే సలహా

▸ భయపడుటకు మీరు భానిసత్వము యొక్క ఆత్మను పొందుకొనకుండా, అబ్బా తండ్రి అని పిలిచే దత్తపుత్రాత్మ ఆత్మను పొందుకొనియున్నారు. (రోమా 8:15).

▸ దేవుడు మనకు భయం కలిగిన ఆత్మను ఇవ్వకుండా బలమును, ప్రేమ, స్వస్థబుద్ధిగల ఆత్మయే ఇచ్చియున్నారు. (2 తిమోతి. 1:7).

దీనిని చదువుచున్నటువంటి ప్రియమైన యవ్వన సహోదరుడా, సహోదరి ! ఒక వేళ మీరు ఏదో ఒక విషయమును గురించి భయపడి సమాధానము లేకుండా దుఃఖమును కోల్పోయి, ఒంటరితనములో కన్నీరు కార్చుచున్నారా? భయమునుంచి విడుదలను పొందుకొనుట మిక్కిలి ఆవశ్యకము. భయములోనే ఉంటున్నట్లయితే భయము మానసిక ఒత్తిడిగా మారుతుంది. మానసిక ఒత్తిడి మిమ్మల్ని ఆత్మహత్య వైపుగా తీసుకొని వెళ్లును. మిమ్మల్ని భయము నుంచి విడిపించుటకు యేసు సిలువలో సాతానును జయించారు. (హెబ్రీ. 2:14,15). అతని ద్వారా మీకు విడుదలను ఇచ్చుటకు అవుతుంది.



**అపవాదికి భయపడువారైతే చాలా ఇష్టము. కాబట్టి ఈ భయం అనే వలను పరచి నెనుగా మనలను నరకమునకు తీసుకొని వెళ్ళుటకు తీవ్రముగా పనిచేయుచున్నాడు. అందువలన మెలకువగా ఉండి భయమునకు స్థానమునివ్వకుండా పరిశుద్ధాత్ముని యొక్క సహాయముతో దానిని అధిగమించి నరక శిక్షకు తప్పించుకొనండి.**

Okay friends, తరువాట నెల నరకమునకు హేతువైన ఇంకొక విషయమును గురించి తెలుసుకుందాం.



# ప్రకాశించండి!

చీకటిలో ఉండే అనేక నగరములు నేడు మెరిసే దీపములుగా ప్రకాశించుచున్నారు. ఎక్కడ చూసినను మెరిసే రంగుల దీపములు మనిషిలో ఉండును చీకటియొక్క భయమును పోగొట్టియున్నది అని చెప్పవలెను. మెరిసే దీపము చీకటిని తొలగించి బాటకు వెలుగును అందిస్తుంది.



మార్గములలో నిర్మించబడియుండే మెరిసే స్టిక్కర్లు, వెలుతురు పడినవెంటనే ప్రకాశించి వాహనములు ఆపదలు సంభవించకుండా సరైన మార్గములో వెళ్ళుటకు సహకరించుచున్నది. ఎప్పుడైతే దాని మీద వెలుతురు పడుతుందో అప్పుడు అవంతా ప్రకాశించుచున్నది. వాహనములు వెళ్ళినవెంటనే, ప్రకాశించిన స్టిక్కర్లు సాధారణ పేపరుగా మారిపోవుచున్నది. కాల కాలముగా చీకటిలో ఆధిక్యతలో ఉండే ప్రజలను. ఎల్లప్పుడు ప్రకాశింపజేసే జీవ వెలుగుగా యేసు ఈ లోకమునకు వచ్చారు. "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండునని వారితో చెప్పెను." (యోహాను 8:12).

నేను లోకమునకు వెలుగు అని యేసు క్రీస్తు మనుష్యులను చూచి "మీరు లోకమునకు వెలుగైయున్నారు" (మత్తయి 5:14) అని చెప్పారు. అనగా వెలుగైన యేసు మనలోనుండినట్లయితే, మనము కూడా ప్రకాశించి చీకటిలో ఉండే ప్రజలకు వెలుగు ఇచ్చే వారుగా ఉంటాము. మన చుట్టూ ఉండే ప్రజలే పాపములోను, శాపములోను, దరిద్రములోను చిక్కుకొని బయటికి రాలేకుండా హృదయము తత్తరపాటుపడుచున్నారు. ఇటువంటి ప్రజల మధ్యలో మనము ప్రకాశించే జ్వాలలుగా ఉండవలేనన్నదే దేవుని యొక్క కోరిక. "అతడు మండుచు ప్రకాశించుచున్న దీపమైయుండెను" (యోహాను 5:35) అని యేసు బాప్తీస్మమిచ్చు యోహాను గురించి చెప్పుచున్నారు.

బాప్తీస్మమిచ్చు యోహాను వెలుగైన యేసును, చీకటిలోనుండు ప్రజలకు పరిచయము చేయునట్లుగా

వచ్చెను. ప్రజలను క్రీస్తు కొరకు సిద్ధము చేసి మారుమనస్సుకొరకైన బాప్తీస్మమునిచ్చి, వారిని క్రీస్తు అయినటువంటి వెలుగునొద్దకు త్రిప్పివేసెను. యేసు యొక్క మొదటి రాకడకు ప్రజలను సిద్ధపరచుటకు ఒక బాప్తిస్మమిచ్చు యోహాను ఉండినట్లుగానే అతని యొక్క రెండవ రాకడకు ప్రజలను సిద్ధపరచుటకు, యేసయ్యకు మీరు అవసరము! యేసయ్యను విశ్వసించండి! మీ ద్వారా ప్రకాశించుటకే కాదు అని చెప్పిన ప్రజల మధ్యలో యేసు మిమ్మల్ని ప్రకాశింపజేయును.



ఇంగ్లాండు దేశములో మిక్కిలి పేదకుటుంబములో జన్మించిన విలియం కేరీ, పేదరికము కారణముగా పాఠశాల చదువును మధ్యలోనే ఆపివేసెను. తాను ఉద్యోగము చేయుచు వచ్చిన అంగడిలో ఉండిన ఇండియా చిత్రపటమును చుసి ప్రతిరోజు ప్రార్థించుచుండెను. చివరిలో 1793వ సంవత్సరము ఇండియా దేశమునకు వచ్చి, అప్పటినుంచి చీకటిలో ఉండిన ప్రజలకు వెలుగునిచ్చే జ్వాలగా ప్రకాశించెను. ఒక సారి కూడ తనయొక్క మాతృదేశమునకు తిరిగి వెళ్ళని ఈయన క్రొత్త నిబంధనను నలభైకు ఎక్కువైన భాషలలోను ఇరవైకన్నా ఎక్కువైన భాషలలోను పూర్తి నిబంధనను తర్జుమాచేసి, వెలుగైన యేసయ్యను అనేకులు తెలుసుకొనునట్లు చేశారు. ఇది మాత్రమే కాకుండా, ఇతను ఏర్పరచిన సెరంబూర్ యూనివర్సిటీ అనే అతిపెద్ద లేఖన కళాశాలలో చదివిన అనేక సేవకులు ఇంకా దేవునికొరకు లేచి ప్రకాశించుచున్నారు. ఎక్కడో పుట్టి పెరిగిన విలియం కేరీ యేసయ్యను విశ్వసించి మన దేశమునకు వచ్చినందువలన, ఆయన ప్రకాశించే వెలుగుగా ఉండెను. మిమ్మల్ని యేసు ప్రకాశింపజేయును. ఏలయనగా ఆయనే, "అది లోకములోనికి వచ్చుచు ప్రతిమనుష్యుని వెలిగించుచున్నది." (యోహాను 1:9). మిమ్మల్ని



ప్రకాశింపజేయుటకు యేసయ్యే వల్ల అవుతుంది...!

బబులోను దేశమునకు బానిసలుగా కొనిపోబడిన దానియేలును, అతనియొక్క స్నేహితులును పాపము, విగ్రహ ఆరాధన, మంత్రవాదులయొక్క ఆధిక్యత నిండిన ఆ దేశములో వారు ప్రభువు కొరకు ప్రకాశించారు. ప్రభువు వారిని ప్రకాశింపజేయ కారణము ఆ దేశములో కనబడిన పాప అలవాట్లకు తమ్మును కాపాడుకొని ప్రభువు కొరకు ప్రియముగా జీవించవలెనని నిర్ణయించుకొని అందులో ధృఢముగా ఉన్నారు. అదిమాత్రమే కాకుండా వారు ప్రతిరోజు పరిశుద్ధ ఆత్మ చేత నడిపించబడి దేవుడిని విశ్వసించియుండినందువలన వారిని పాప చీకటి అధిగమించలేదు. "ఆయనయందు నిలిచియుండువాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడను లేదు ఎరుగనులేదు." (1 యోహాను 3:6). దానియేలును అతనియొక్క స్నేహితులును ప్రభువు నందు నిలిచియుండినందువల్లనే వారు ఆ దేశములో ప్రకాశించగలిగారు. మీరు కూడ దేవుని విశ్వసించి లోకములోని పాపములకు మిమ్మల్ని తొలగించుకొని కాచుకొని పరిశుద్ధాత్ముని చేత నడిపించబడినట్లయితే ప్రభువు కొరకు ప్రకాశించెదరు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా, "యెహోవాయే దేవుడు, ఆయన మనకు వెలుగు నను గ్రహించియున్నాడు..." (కీర్తనలు 118:27). సూర్యుడిని చుట్టి వచ్చే చంద్రుడు, సూర్యుని యొక్క వెలుగును పొందుకొని భూమికి వెలుగును ఇచ్చునట్లే మీరు కూడ లోకము యొక్క వెలుగైనటువంటి క్రీస్తునందు నిలిచియుండి పాప చీకటిలో ఉండే ప్రజలు మధ్యలో ప్రకాశించి వెలుగును ఇవ్వండి.**

# భావాలు

# కోరికలు (Cravings)



வாலிபர்களாகிய நாம் இன்று மிகவும் போட்டி நிறைந்த உலகில் வாழ்ந்து கொண்டிருக்கிறோம்.

ஒவ்வொரு நாட்களையும் நாம் எதிர்கொள்ள நமக்கு முன்பாக பல சவால்கள் இருக்கின்றன. இதன் மத்தியில் தான் நாம் நம்முடைய உணர்வுகளைப் பலவாறு வெளிப்படுத்துகிறோம்.

அதிலும் குறிப்பாகப் பயம், தனிமை, கோபம், வெறுப்பு, மன அழுத்தம் போன்ற பல எதிர்மறையான உணர்வுகளை அனுபவிப்பராய் நீங்கள் இருந்தால் இந்தப் பகுதி உங்களுக்கே!

Cravings అనగా, ఒక ప్రత్యేకించిన వస్తువుమీద లేదా ఆహారము మీద కలిగే నిగ్రహించుకోలేని బలమైన కోరిక లేదా ఆశ అని చెప్పవచ్చును. దీనిని తెలుగులో కోరిక లేదా ఆశ అని చెప్పవచ్చును. ఇది కూడా ఒక రకమైన కోరిక అవుతుంది. ఇది ఒకరిని బానిసత్వము వైపుగా తీసుకొని వెళ్ళు లక్షణము కలది.

ఉదాహరణకు

మధ్యరాత్రిలో బిరియాణి (Midnight Briyani) తినవలెను అనే కోరిక తీసుకొని వచ్చును.





నిర్దేశించిన సమయము వచ్చినట్లయితే పొగత్రాగుట లేదా మధ్యపానము సేవించవలెనన్నటువంటి కోరిక తీసుకొని వచ్చును.

కొందరికి క్రొత్త Bike లేదా కారు కొనవలెనని కోరిక కలుగుతుంది.



ఇలా నిగ్రహించుకోలేని ఈ కోరికను ఎలా నిగ్రహించుకొనుట అనేదానిని ఈ నెల భాగములో మనము చూడబోవుచున్నాము.

“అలాగయితే నాకు కోరికలే ఉండకూడదా? లోకములోని వస్తువులు మనము అనుభవించేదానికే కదా! నాకు నచ్చిన Bike లేద కారు కొనుటకు మనము కొనవలెనని ఆశపడకూడదా? Friends తోడుగా చేరి రకరకాలైన ఆహారములు తినుటకు మనము ఆశపడకూడదా?” ఇటువంటి ప్రశ్నలు మీ హృదయములో తలెత్తుచున్నదా???

**ప్రియమైన యవ్వనస్థులారా! కోరికలు మోసమైనవి కాదు. అయితే అవి వ్యామోహముగా మారి, క్రీస్తు యేసు మీద గల ప్రేమ కన్నా ఎక్కువైనప్పుడు, అదే సమస్యగా మారుచున్నది.**

# కోరికలు యొక్క పర్యవసానములు

పొగాకు, రాత్రిపూట భోజనములు, మద్యపానము, ఇతర ప్రపంచ వస్తువులన్నిటి మీద కలిగే ఇటువంటి కోరికలు, క్రింద గల కొన్ని మార్పులను మనవద్ద కలిగించును.



- మానసిక స్థితి మార్పు (Psychological changes)
- హృదయ స్పందన హెచ్చుదల (Increase in heart rate)
- రక్త పోటు (Blood Pressure)





# కోరికలను అధిగమించుటకు కొన్ని సులభ సూచనలు

నడక, కలలను నేర్చుకొనుట, ఈతకొట్టుట, క్రీడ, కుటుంబముతో సమయము ఖర్చు చేయుట, ప్రార్థించే స్నేహితులతో ఐక్యత కలిగియుండుట, వ్యక్తిగత ప్రార్థనను హెచ్చించుట వంటి ముఖ్యమైన విషయములలో మిమ్మల్ని మీరే పాల్గొనునట్లుచేయుటతో, మీ యొక్క కోరికలను తరిమికొట్టగలరు.

## పరిశుద్ధ గ్రంథ సలహాలు




- మీ యొక్క బలము మీద ఆనుకొనకుండా ప్రభువు యొక్క బలము మీద ఆనుకొని పరిశుద్ధాత్మని యొక్క సహాయముతో ప్రార్థించి కోరికను అధిగమించండి. (ఫిలిప్పీ. 4:13)
- లోక కోరికలను అధిగమించుటకు లేఖన వాక్యముల ద్వారా మీ యొక్క మనస్సును నూతనపరచుటలో శ్రద్ధవహించండి. (రోమా 12:2).
- కోరికలను ప్రేరేపించే పరిస్థితులు మరియు శోధనకరమైన విషయములను వదిలి పరుగెత్తుటకు ప్రయత్నించండి. శోధనను అధిగమించుటకును దానినుండి తప్పించుకొనుటకు ప్రభువు మార్గము చూపించును అని విశ్వసించండి. (1 కొరింథీ. 10:13)
- ప్రార్థన, స్తుతి, ఆరాధన మరియు లేఖన పఠణము ద్వారా దేవునితో గల సంబంధములో ఉండి పరిశుద్ధాత్ముని ఫలమైనటువంటి ఆశానిగ్రహమును అభ్యాసము చెయ్యండి. (గలతీ. 5:22-23).
- కోరికలు అతిపెద్ద అవసరతనుండి లేదా విజయస్థలమునుంచి వచ్చునది అన్నదానిని ఎరిగి, తాత్కాలిక సుఖములలోగాక దేవునిలో సంపూర్ణత చెందియుండుడి. (కీర్తనలు. 107:9).
- ఉపవసించి శరీరమును నియంత్రించి ప్రార్థించుట ద్వారా ఆత్మీయ మనుష్యుడు బలమునొంది, సులభముగా కోరికలను అధిగమించవచ్చును. (మత్తయి. 6:16-18).

**దీనిని చదువుచున్నటువంటి ప్రియమైన యవ్వన హృదయములారా! మిమ్మల్ని బానిసగా చేయు ఏ విషయమైనను "NO" చెప్పుటకు తీర్మానించుకొనండి. తీసుకొన్న నిర్ణయములో స్థిరముగా నిలిచియుండుడి కోరికలను బానిసగుట లేదా దానిని నియంత్రించి జీవించుట, మీ యొక్క choice గుర్తుంచుకోండి! మీరు భానిసలు కారు; రాజు యొక్క పిల్లలు...!!**

# వీరముకలిగిన తిమోతి

భాగము-9





Hi friends, అందరు ఎలా ఉన్నారు? మీ అందరికి యేసు క్రీస్తు నామములో నా యొక్క ప్రియమైన శుభములు! వీరముకలిగిన తిమోతి అనే ఈ శీర్షిక ద్వారా మిమ్మల్ని అందరిని కలుసుకొనుటలో నాకు మిక్కిలి సంతోషము.


గడచిన నెల శీర్షికలో అపోస్తలుడైన పౌలు తిమోతికి వ్రాసిన మొదటి పత్రికయొక్క వివరణను, పౌలు అపోస్తలుడు తిమోతిని ఎఫేసి సంఘమును పర్యవేక్షించుటకు పంపి, అక్కడ ఆయన నెరవేర్చవలసినటువంటి పనులను గురించి, ఒక సంఘముయొక్క దర్శనమును గురించి మనము చూశాము.

ఈ నెల అపోస్తలుడైన పౌలు తిమోతికి వ్రాసిన రెండవ పత్రికను గురించి మనౌ చూద్దాం. రండి శీర్షికలోనికి వెళ్దాం!

## నేపథ్యం

క్రీ.శ. 67వ సంవత్సరము పౌలు యొక్క చివరి రోజులలో వ్రాయబడినదే తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక. పౌలు ఈ పత్రికను వ్రాసేటప్పుడు, డచన్ వంటి చీకటి నిండిన చెరలో మూడవ సారి బంధించబడియుండెను.

ఈ పత్రిక యొక్క speciality ఏమేమి ఇది పౌలు వ్యక్తిగతముగా తిమోతి కొరకే వ్రాసిన పత్రిక.



## ఉద్దేశము

పౌలుకు తాను మరణించబోవుట తెలిసియుండికూడ, అందుకు ముందుగా ఆత్మీయ కుమారుడైనటువంటి తిమోతిని తన యొద్దకు రప్పించి, అతనిని చూసి ప్రోత్సహించవలెనని కోరిక ఉండియుండినది. అందువలన తిమోతిని తన వద్దకు రప్పించుట కొరకు, దేవుడు ఇచ్చిన సేవను ఎంత శ్రద్ధతో నెరవేర్చవలెనని ఈ పత్రికలో అతనికి నేర్పించుచున్నాడు.

## తిమోతియొక్క ఆనవాలు

పౌలు తిమోతిని ఈ పత్రికలో ప్రియమైన కుమారుడా అని 2 సార్లు వ్రాయుచున్నాడు. అదిమాత్రమే కాకుండా, మాయలేని విశ్వాసము కలిగినవాడు అని, చిన్న వయస్సు మొదలుకొని లేఖన వాక్యములు ఎరిగిన వాడు అని సేవకుడు అని తెలియజేయుచున్నాడు. Superకదా friends… యవ్వనస్థుడైనటువంటి తిమోతి మిక్కిలి ప్రసిద్ధిగాంచిన అపోస్తలుడైనటువంటి పౌలు వద్దనుంచి మంచి సాక్ష్యము పొందుచున్నాడు. నేడు మనలను ఇతరులు ఎవ్వరైన గుర్తిస్తారా అని మనము ఆలోచించాలి.



## పౌలు యొక్క సూచనలు


పౌలు తిమోతిమీద చేతులుంచినప్పుడు అతనిమీద కలిగిన దేవుని యొక్క వరమును రగిల్చునట్లు సూచించుచున్నాడు. తిమోతి పౌలు వద్ద అడిగిన ఆరోగ్యకరమైన వాక్యమును గైకొనుటకును, అందులో నిలిచియుండునట్లును సూచించుచున్నాడు. శ్రమలలో ధృఢముగా ఉండవలేనని సూచించుచున్నాడు.

## తిమోతికి ఇవ్వబడిన హెచ్చరికలు

- పరిచర్యలో కలిగే ఉపద్రవముల నిమిత్తమును లోక కోరికల నిమిత్తమును, తొలగిపోయిన పీకోలు, అలెక్సందరు అనే సేవకులు మధ్యలో కీడు అనుభవించుటలో జాగ్రత్తగా ఉండునట్లు 3 సార్లు పౌలు హెచ్చరించారు.
- తప్పుడు బోధనలను బోధించే బోధకుల మధ్యలో సత్య వాక్యమును నిదానముగా బోధించే, దేవునికి ముందుగా ఉత్తమముగా నిలిచే సేవకునిగా ఉండవలెను.
- అనవసరమైన వ్యర్థమైన మాటలకును వాదములకును దూరముగా ఉండవలెను,
- లైంగికపరమైన కోరికలకు తొలగి పరుగెత్తవలెను.
- సమయము అనుకూలించినను, అనుకూలించకపోయినను వాక్యమును జాగ్రత్తగా ప్రసంగము చెయ్యవలెను.
- అన్నింటిలోను స్పష్టమైన తెలివి కలిగినవాడుగా ఉండి సువార్తికుని యొక్క పనిని నిజాయితిగా చేసి పరిచర్యను నెరవేర్చవలెను.,
- తొలగిపోయిన సేవకులను గురించి హెచ్చరికగా ఉండునట్లు సూచించుచున్నాడు.

## తప్పుడైన బోధనలను నియంత్రించు యుక్తి

తప్పుడైన బోధనలను గురించి వాదన చేయకుండా ప్రభువుకు ముందుగా హెచ్చరించి బుద్ధి చెప్పు పని, సత్యమును స్పష్టముగా బోధించు బోధక సమర్థుడు, కీడును సహించుకొనువాడుగా ఉండునట్లును, సత్యమును ఎదిరించి మాట్లాడువారు సత్యమును ఎరుగునట్లు వారికి శాంతముగా ఉపదేశించునట్లును పౌలు తిమోతికి సలహాను ఇచ్చుచున్నాడు.



అంతేగాక తన పరిచర్య బాటలో ఒక మంచి పోరాటమును పోరాడి పరుగును జయముతో ప్రభువైన యేసు క్రీస్తుకు ముందుగా ముగించి విశ్వాసమును కాచుకొనినట్లు, తిమోతి ఉండవలెనని బలవంతముచేయుచున్నాడు. తన స్వంత కుమారునివలె ఉండిన తిమోతిని త్వరగా చూడవలెనన్నటువంటి కోరికలో వేసవికాలమునకు ముందుగానే తన వద్దకు రమ్మని తాను వచ్చునప్పుడు పౌలు వదిలి వచ్చిన పై అంగి, పుస్తకములు, పత్రికలు వీటినన్నిటిని అంతా తీసుకొని రమ్మనునట్లు చెప్పుచున్నాడు. ఇదే పౌలు ద్వారా తిమోతికి వ్రాయబడిన రెండవ పత్రిక. ఇది పౌలు, తాను మరణించుటకు ముందుగా వ్రాసిన చివరి పత్రిక అని మనము చెప్పుకొనవచ్చును.

అబ్బబ్బా! ఈ పత్రికలో కేవలం నాలుగే అధ్యాయములు మాత్రమే కాని, ఇందులో ఎన్ని విషయములను పౌలు తిమోతికి వ్రాసియున్నాడు చూడండి! తనకు చెప్పబడిన సూచనలు, హెచ్చరికలు, సలహాలు అన్నింటిని శ్రద్ధతో విని ఆలోచించి చేసినందువలన తిమోతి ఎవ్వరిద్వారాను కదిలించబడలేనటువంటి సేవకునిగా సాధించుటకు అయినది.

పౌలు, పరిచర్యలో ఎదుర్కొనిన శ్రమలు అన్నింటిని తిమోతియు, ఇతర సేవకులును ఎరిగియున్నారు. వారిలో కొందరి తొలగిపోయారు. కాని యవ్వనస్థుడైనటువంటి తిమోతి నిలిచియుండుట ఎంత పెద్ద విషయము కదా?


**ఈ పత్రిక తిమోతికి మాత్రమే కాదు friends..., యవ్వనస్థులైనటువంటి మనకు కూడ, తప్పుడైన బోధనలు శక్తిపొందుచున్న ఈ రోజులలో, "పరిచర్యకు వచ్చినట్లయితే ఆశీర్వాదము మాత్రమే; శ్రమననుభవించనవసరములేదు" అని చెప్పే మనుష్యుల మధ్యలో తిమోతి వలే నిలిచి యుండుటకును శ్రమను అనుభవించుటకును మీరు సిద్ధమా? మనము కూడ ఈ హెచ్చరికలను సలహాలను ఆలోచించి ఆచరించుదాం.**

వీర శకం కొనసాగును...

# ప్రార్థించే హస్తముతో

## ఉద్యోగమును కోల్పోవుట

ప్రపంచస్థాయిలో గడచిన ఆరు నెలలలో మాత్రము లక్షలమంది ఉద్యోగమును కోల్పోయి యున్నారు. ఈ సంవత్సరము పారిశ్రామిక రంగములో మాత్రము 1.24 లక్షల మంది ఉద్యోగమును కోల్పోయి యున్నారు. 2024వ సంవత్సరము జూలై నెలలో మాత్రము 34 సంస్థలనుంచి 8000 మంది ఉద్యోగమును కోల్పోయి యున్నారు. రాబోవు రోజులలో ఈ ఉద్యోగ నిర్మూలన కొనసాగును అని చెప్పుచున్నారు. నెలవారి జీతము ఆపివేయుటవలన అప్పు తీసుకునే పరిస్తితి కలిగి అనేకులు మానసిక వ్యధకు లోనగుచున్నారు. గడచిన ఏడు సంవత్సరములలు 37 లక్షల సన్నకారు పరిశ్రమలు మూయబడియున్నది. ఇందువలన 1.34 కోట్లమంది ఉద్యోగమును కోల్పోయి యున్నారు.



### ప్రార్థన విన్నపములు

1) ఉద్యోగమును కోల్పోయి యున్న సుమారు 1.24 లక్షల మందికి ఉద్యోగ అవకాశములు కలుగునట్లు ప్రార్థించండి.

2) ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశములు కలుగునట్లును, ఉద్యోగ నిర్మూలను ఆపివేయబడునట్లు ప్రార్థించండి.

3) ఉద్యోగము కోల్పోవుట వలన మానసిక వ్యధకు లోనగుచున్నవారు స్వస్థత పొందుకొనునట్లును, వారికి తగిన ఉద్యోగము కలుగునట్లును ప్రార్థించండి.

4) మూసివేయబడిన సన్నకారు పరిశ్రమలు మరల ప్రారంభించబడి ఉద్యోగ అవకాశములు కలుగునట్లు ప్రభుత్వము చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించండి.

## విడాకులు

ఇండియాలో 100లో ఒక వివాహము విడాకులతో ముగియుచున్నది. ఢిల్లీ ముంబయి మరియు బెంగళూరు వంటి నగరములలో విడాకుల నిష్పత్తి 30 శాతమునకు పైన ఉన్నది. విడాకులు ఎక్కువగా జరిగే రాష్ట్రములలో 18.7 నిష్పత్తితో మహారాష్ట్రా మొదటి స్థానములో, కర్ణాటక 11.7 నిష్పత్తిలో రెండవ స్థలములోను, ఉత్తర ప్రదేశము 8.8 నిష్పత్తిలో మూడవ స్థానములో, పశ్చిమ బెంగాళ్ 8.2 నిష్పత్తితో నాలుగ స్థలములోను, ఢిల్లీ 7.7 నిష్పత్తితో అయిదవ స్థానములో కలదు. తమిళనాడు 7.1 నిష్పత్తితో ఆరవ స్థానములో కలదు.



### ప్రార్థన విన్నపములు

1) విడాకుల కేసులు నమోదు చేసుకొనియున్న భర్త భార్య మరలా కలిసి జీవించుటకును, వారిలో క్షమించు గుణము కలుగునట్లును ప్రార్థించండి.

2) భర్త భార్యలో సహించుగుణము, సర్దుకొనుట, ప్రేమ, ఐక్యత కలుగునట్లు ప్రార్థించండి.

3) కుటుంబములను వేరుచేయుటకు పోరాడు సాతాను యొక్క ప్రణాళికలు నశించబడునట్లు ప్రార్థించండి.

4) న్యాయస్థానములో నిలిచియుండే విడాకుల దావాలు త్వరలో ముగించబడి, కుటుంబ జీవితము ఆశీర్వదించబడునట్లు ప్రార్థించండి.

# అక్టోబరు 2024

## ఇశ్రాయేలు యుద్ధము

2023 అక్టోబరు మొదలుకొని ఇశ్రాయేలు మీద 7000 క్షిపణులు తాకిడులు చేయబడియున్నది. రెండు రోజులలో సరిహద్దునుంచి సుమారు 2 లక్షల మంది ఉన్న వలసవెళ్లియున్నారు. ఇశ్రాయేలు ఇంతవరకు లెబనోను యొక్క 7 సైన్యాధికారులను హతమార్చియున్నది. ఇశ్రాయేలు – ఈరాన్ ఘర్షణ 2024కు తరువాత హెచ్చుయియున్నది. ఈ తాకిడి ఈ క్షణమైన యుద్ధముగా మారుటకు అవకాశముకలదు.



## ప్రార్థన విన్నపములు

1) ఇశ్రాయేలు – లెబనోను మధ్యలో సమాధానము కలుగునట్లు, క్షిపణులు తాకిడులనుంచి సామాన్య ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించండి.

2) రెండు దేశ ప్రభుత్వములమీద దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

3) ఇశ్రాయేలు – ఈరాన్ మధ్యలో సంధి కుదురునట్లు ప్రార్థించండి.

4) ఇక్కడ జరిగే యుద్ధమువలన చిన్న పిల్లలు ప్రాణము కోల్పోవుట ఆగివేయబడునట్లును, ఇక మీదట మరణములు జరుగకుండా ఉండునట్లు ప్రార్థించండి.



## వ్యవసాయము

ఇండియాలో 11.8 కోటి మంది వ్యవసాయులు కలరు. గడచిన 2022వ సంవత్సరములో గణాంకాల ప్రకారముగా ఇండియాలొ ప్రతి గంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకొనుచున్నాడు. 2022 వ సంవత్సరము, 11,290 ఆత్మహత్య కేసులు నమోదైనట్లు జాతీయ నేర పత్రిక నివేదిక (2023) తెలియజేయుచున్నది. ఈ దేశములో ఆత్మహత్యచేసుకొనుచున్న వారి యొక్క సంఖ్యలో 6.6% అగును.



## ప్రార్థన విన్నపములు

1) ఇండియాలో గల 11.8 కోట్లమంది రైతులు రక్షించబడునట్లు ప్రార్థించండి.

2) అప్పుల సమస్యలో చిక్కుకొనిన వ్యవసాయులు రక్షించబడునట్లు ప్రార్థించండి.

3) రైతులకు లబ్దికలిగించే ప్రణాళికలను ప్రభుత్వము తీసుకొని వచ్చునట్లు ప్రార్థించండి.

4) రైతులు ఆత్మహత్య చేసుకొనుట నిర్మూలించబడునట్లును, వారి యొక్క జీవనాధారము హెచ్చించబడునట్లును ప్రార్థించండి.



# ఉజ్జీవమును ఉపద్రవమును విభజించుటకు కుదరదు!

భాగము – 3

ఈ ఉజీవ కాలములో ప్రభువు కొరకు లేచి ప్రకాశించుటకు ప్రియమైన యవ్వనస్థులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు. గడచిన 2 నెలలుగా 'ఉజ్జీవము ఉపద్రవము' అనే శీర్షికలో మణిపూర్ రాష్ట్రములో జరిగే ఉపద్రవములను గురించి ఉజ్జీవమునకు మణిపూర్ రాష్ట్రము ఎంత ముఖ్యము అనునది లేఖన ఆధారముగా తెలుసుకున్నాము. ఈ నెల, మణిపూర్ ప్రజలు ఎందుకు నివాసం మార్చుకొని తాత్కాలిక స్థలములలో నివసించుచున్నారు అన్నదానిని గురించి చూడబోవుచున్నాము.

మణిపూర్ ప్రజలు ఎన్నడు మత భేదాలను పెద్దది చేసేవారిగా ఉండినది లేదు. కుక్కీ మరియు నాగా సమాజమువారితో కలిసి జీవించిన మైదీ ప్రజలే, కుక్కీ ప్రజలకు రాష్ట్ర పాలనలో కూడ ఒక మంచి స్థానాన్నిచ్చారు. ప్రస్తుతము ఉండే ఆందోళనలో ఇద్దరి సమాజములో ప్రాణనష్టములు, బాధింపులు ఏర్పడియున్నది. ఇందులో సుమారు 60,000 పైబడిన ప్రజలు నివాస స్థానములను కోల్పోయి తాత్కాలిక గుడారములలో ఉంచబడియున్నారు. వారిలో మైదీ మరియు కుక్కీ సమాజము వారు ఇరువురు కలరు. సంఘర్షణలు ప్రారంభించినప్పుడే గర్భిణీలు శిబిరములకు కొనిపోబడ్డారు. సంఘర్షణ, తుపాకీ కాల్పులు అని ఇంకా మణిపూరులో ప్రశాంతత కలుగలేదు. ఇద్దరు తరపున సర్వసాధారణముగా ఆయుధములు ఉపయోగించుచున్నారు. ప్రస్తుతము మణిపూరులో సంఘర్షణ తగ్గియుండినను కూడ ఇంకా సమస్య పూర్తిగా ముగింపునకు రాలేదు. అప్పుడప్పుడు కొద్ది ప్రాంతములలో ఘర్షణలు, తుపాకి కాల్పులు సంఘటనలు జరుగుచున్నవి. మణిపూరులో ప్రశాంతత నెలకొని అక్కడనుంచి వలసవెల్లిన వారు మరల స్వంత నేలకు తిరిగి భయము లేకుండా ఐక్యతతో జీవించవలెనన్నదే అందరియొక్క ఎదురుచూపు.

దీనిని చదివేటప్పుడే, లేఖనములో ఒక సంఘటన జ్ఞాపకమునకు వచ్చుచున్నవి, యూదా రాజైనటువంటి యెహోయాకీము పరిపాలించిన కాలములో ఇశ్రాయేలు ప్రజలను ప్రభువు, బబులోను రాజైనటువంటి నెబుకద్నెజరు చేతికి అప్పగించెను. అలా యెరూషలేములోనుంచి బబులోనుకు కొనిపోబడినవారే దానియేలు. దానియేలు పరాయి దేశములోను దేవునికి ప్రథమ స్థానమునిచ్చి ఆయన మీద విశ్వాసముంచి, దేవుని కొరకు తన ప్రాణమును సైతము గొప్పదిగా తలంచుకొనకుండా భక్తి సంకల్పమును చాటుకున్నారు. వేడిద్వారాను అపవిత్రపరచబడకొనకుండా కాచుకొనెను.

ఇతనియొక్క ప్రవర్తనచేత రాజైన దర్యావేషు ప్రభువు తన దేవునిగా అంగీకరించెను. అదిమాత్రమే కాకుండా తన యొక్క పాలనకు సంబంధించిన అందరికి "దానియేలు దేవుడే రక్షకుడు, జీవముగల దేవుడే, ఆయనకు వణికి భయపడవలెను అని నిర్ణయించబడినది" అని ప్రకటించారు. అవును ప్రియమైనవారలారా, బానిసలుగా మార్చి తీసుకొనిపోబడిన ప్రజలలో ఒకరైన దానియేలు ద్వారా దర్యావేషు రాజు పరిపాలించిన ప్రాంతములో ఒక ఉజ్జీవము సంభవించినది. నేడు మణిపూరులో సంభవించిన సంఘర్షణలవలన ప్రజలు చెదరిపోయియున్నారు. వారు చెదరిపోయియున్న ప్రాంతములో గల ప్రజలు, అధికారుల వంటి వారు దేవునియొక్క పిల్లలయొక్క ప్రవర్తనల ద్వారా దేవునిని తమ స్వంత రక్షకుని అంగీకరించెదరు అనే దానిలో సందేహము లేదన్ కుని పిల్లల ద్వారా ఉజ్జీవము వ్యాపించబోవుచున్నది. కీడును మేలుగా మార్చేవారే మన సర్వశక్తిమంతుడైన దేవుడు...!!

**"జనముమీదికి జనమును రాజ్యముమీదికి రాజ్యమును లేచును, అక్కడక్కడ భూకంపములు కలుగును, కరవులు వచ్చును. ఇవే వేద నలకు ప్రారంభము. మిమ్మునుగూర్చి మీరే జాగ్రత్తపడుడి. వారు మిమ్మును సభల కప్పగించెదరు; మిమ్మును సమాజమందిరములలో కొట్టించెదరు; మీరు వారికి సాక్ష్యార్థమై అధిపతుల యెదుటను రాజుల యెదుటను నా నిమిత్తము నిలువబడెదరు."** (మార్కు 13:8-9).






TECH - 9

# చరవాణిని నియంత్రించు!

వందనములు స్నేహితుల్లారా..! మరలా మిమ్మల్ని అందరిని ఈ శీర్షికలో కలుసుకొనుటలో మిక్కిలి సంతోషము. సాంకేతిక రంగము రోజురోజుకి అభివృద్ధి చెందుచున్నది. మనము ఆ యొక్క అభివృద్ధిలో ఒకరిగా పాలుపంచుకొని వచ్చుచున్నాము. కూరగాయలు తీసుకొనే అంగడినుంచి కారుకొనే showroom వరకు మనము సాంకేతిక రంగము యొక్క సహకారమును పొందుకొనుచున్నాము. చదివే పిల్లలకు చదువు నేర్పించే ఉపాధ్యాయులకు సాంకేతిక రంగము ఆవశ్యకరముగా ఉన్నది. ఈ మధ్య కాలములో AI సాంకేతికత అందరిని ఆకర్షించుచున్నది. మనిషి యొక్క మెదడులాగానే ఆలోచించి పనిచేయగలిగే శక్తిని బయలుపరచే విధముగా ఇది రూపొందించబడుచున్నది. మనలో పలువురు ఈ Artificial Intelligence సాంకేతికత అభివృద్ధి చూచి ఆశ్చర్యపడియుండవచ్చును. మనము అడిగే ప్రశ్నలకు అవి స్పష్టముగా సమాధానమును అందిస్తుంది. దినచర్యలలో సహాయము చేసే "ChatGPT" వంటి సాంకేతికతలు మనకు మిక్కిలి సహాయకరముగా ఉంటున్నది.

Facebook సంస్థ 2012వ సంవత్సరములో ఇన్‌స్టాగ్రాము మరియు 2014వ సంవత్సరము whatsapp వంటి సంస్థలను స్వంతముగా కొన్నది. కాబట్టి 2021వ సంవత్సరమునుంచి ఈ సామాజిక మాధ్యమాలను నిర్వహించే సంస్థగా META (మేటా) అని పేరు మార్చబడినది. 2024వ సంవత్సరమునుంచి META AI అనే కృత్రిమ మేధస్సు కలిగిన META సంస్థయొక్క సామాజిక మాధ్యమాలలో తీసుకొనిరాబడినది.

ఇప్పుడు మీ యొక్క whatsappలో AI సందేశములు లభించే విధముగా మేటా సంస్థ తన యొక్క సాంకేతికతను రూపొందించియున్నది. ఇందువలన ఏమి ప్రయోజనములు? దీనిని ఎలా వినియోగించుట? అన్నదానిని ఈ నెల చూద్దాం.

మొదటగా MetaAI న్యూజిలాండ్, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి దేశములలో మాత్రము లభించినది. ప్రస్తుతం మీరు వాట్సప్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రాము వంటి యాప్స్ AI chatbotను వినియోగించవచ్చును. మీ యొక్క ఇష్టాలు మరియు అవసరతలు ఆధారముగా చేసుకొని క్రొత్త సమాచారములు, వీడియోలు మరియు ఇతర Post-లను చూచుకొనుటకు Meta AI మీకు సహకరించును. మీ యొక్క సందేశములను టెక్స్ట్ (Text) రూపములో ఎంటర్ చేసినట్లయితే Meta AI మీకు చిత్రములను రూపొందించి ఇచ్చును. ఆంగ్లములో మెయిల్ వ్రాయుట కొందరికి కష్టముగానే ఉండును. ఇటువంటి సహాయములను పొందుకొనుటకు, మీరు Meta AIను వినియోగించవచ్చును.

### Meta AIను ఏ విధముగా వినియోగించుట అని అడుగుచున్నారా?

వాట్సప్ యాపును తెరచిన వెంటనే, క్రింద కుడివైపున అమర్చబడియున్న "బ్లూ రింగ్" ఐకానును చూడవచ్చును. ప్లే స్టోరునుంచి వాట్సాప్-ను చేసిన తరువాత, ఈ ఐకానును క్లిక్ చేసినట్లయితే, క్రొత్త chat తెరవబడును. దీనిని వినియోగించి మీ యొక్క ప్రశ్నలను మీరు Meta AI-వద్ద అడగవచ్చును.

**మీ యొక్క చదువు మరియు ఉద్యోగమునకు సంబంధించిన ప్రశ్నలను మీరు Whatsapp యాపును అడిగి తెలుసుకొనవచ్చును. ప్రపంచములో పలు ఆవిష్కరణలు మన ఉపయోగము కొరకు కనిపెట్టబడియున్నది, దానిని సరైన విధముగా వినియోగించినట్లయితేనే మనము కూడా ప్రకాశించేవారిగా జయించేవారిగా మార్చబడుటకు అవుతుంది.**

# రైలు ప్రయాణం

భాగం-6

శనివారం సాయంత్రం ఆంద్ర తన ఇంటికి బాల్కనిలో కూర్చొని whatsapp స్టేటస్ చూస్తున్నాడు. విక్కీయొక్క వాట్సప్ స్టేటస్‌లో విచారకరమైన వాటిని మరియు వీడియోలు ఉండుటను చూసి అతనికి call చేశాడు.



**ఆంద్ర:** (ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్...) ఏమి.. కాల్ చేస్తే తీయడంలేదు. పెద్ద problemగా ఉంటుందేమో? అని ఆలోచిస్తున్నప్పుడూ, విక్కీ మరలా చేశాడు.

**విక్కీ:** చెప్పు ఆంద్ర... (బాధాకరమైన స్వరముతో)

**ఆంద్ర:** హాయ్ విక్కీ... ఎలా ఉన్నావు?

**విక్కీ:** ఏదో ఉన్నాను... (విరక్తితో)

**ఆంద్ర:** నువ్వు చెప్పడమును చూస్తేనే తెలుస్తా ఉంది, ఏదో సమస్య అని... ఏమి అని చెప్పు.

**విక్కీ:** కొద్ది రోజులుగానే pressure ఎక్కువగా ఉంటున్నది. ఇప్పుడు నేను ఉద్యోగము చేసిన ప్రాజెక్టును ముగించబోవుచున్నారంటా, మా Teamలో ఉండే 4 ఉద్యోగమునుండి పంపించబోవుచున్నారు; అందులో నా పేరు కూడా ఉంది అని చెప్తున్నారు... ఏమి చేసేది అని తెలియడం లేదు.

**ఆంద్ర:** (దిగ్భ్రాంతితో) ఏమి చెప్తున్నావు? ... సరే నీ పేరు ఉంది అని చెప్పారా? లేదా ఉండొచ్చు అని చెప్పారా?

**విక్కీ:** అదంతా చెప్పలేదు, సోమవారం తెలుస్తుంది.

**ఆంద్ర:** రేయ్ విక్కీ, ఇంకా ఎవరని చెప్పనేలేదు... అంతలోనే విచారకరమైన స్టేటస్ అంతా పెట్టేసావు...

**విక్కీ:** ఖచ్చితంగా పేరు ఉంటుంది రా...



**ఆంద్ర:** విక్కీ ! నేటి రోజులలో ప్రపంచములోనే ఎక్కడ చూసినను ఈ నిరుద్యోగము కలుగుతూనే ఉంటున్నది. ఈ సంవత్సరములో మాత్రము 1.24 లక్షల మంది ఉద్యోగమును కోల్పోయి యున్నారు. ఇంకా చెప్పాలంటే గడచిన జూలై నెల మాత్రము 34 సంస్థలు 8000 మందిని ఉద్యోగమును వదిలి తొలగించినది.

**విక్కీ:** నాకు ఇలాంటి ఒక పరిస్థితే రాబోవుచున్నది.. నాకు చాలా commitments ఉంది రా...

**ఆండ్ర:** ఉద్యోగము కోల్పోయిన కష్టం మాత్రమే అర్థమగుచున్నది, కాని నిన్ను ఉద్యోగమును వదిలి తొలగిస్తారని ఇంకా ఎవ్వరు చెప్పనేలేదే !

**విక్కీ:** సరే... ఇప్పుడు ఏమి చేసేది?

**ఆండ్ర:** నేను చెప్తే కోపపడకూడదు...

**విక్కీ:** ఏమి చెపావు? కోపపడాలా? వద్దా అని చూస్తాను...

**ఆండ్ర:** నువ్వు ఎందుకు prayer చేయకూడదు? ఒక సారి try చేసి చూడు. నేను కూడ నీ కొరకు Prayer చేస్తాను. మనమిద్దరము కలిసి ప్రార్థిస్తే ఖచ్చితముగా నీకు మంచిది జరుగుతుంది.

**విక్కీ:** (ఇష్టం లేదు అయినను వేరే మార్గము లేదు) సరే అని చెప్పాడు. ఆండ్ర అతనికొరకు చిన్న ఒక ప్రార్థన చేసాడు. **(మరుసటి రోజు ఇద్దరు చర్చికి వెళ్ళారు.)**

**ఆండ్ర:** ఇప్పుడు ఎలా ఉంది విక్కీ?

**విక్కీ:** మనసుకి కొంచెం ఆదరణగా ఉన్నది... నేను అనుకున్నట్లుగా చాలా మోసముగా లేదు...

**ఆండ్ర:** నీవు ఏమి చింతించవద్దురా... రేపు మంచిదే జరుగుతుంది.

(ఆదరణకరమైన మాటను చెప్పి పంపాడు విక్కీ. అలాగే ఇద్దరు సెలవుతీసుకొని వెళ్ళారు).

యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

చిత్తూరులో
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

హైదరాబాద్ లో
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020

తిరుపతి లో
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
Ph: 94889 38305

సికింద్రాబాదులో
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
సహో. మోహన్ సి లాజరస్

# NISUIN BERIYTH

## (వివాహ నిబంధన)
## భాగం - 9

## వివాహములో ఖచ్చితముగా చేయకూడనివి

### ఇతరుల కాడితో పెనవేయబడకూడదు

"మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి."
(2 కొరింథీ. 6:14)



కాడి అనగా ఏమి? ఎద్దుల బండిని చూసియుండెదరు. అందులో రెండు ఎద్దులను కలుపుటకును, బండిని లాగుటకును, ఎద్దులమీద ఉంచబడుటకు చెట్టు కొయ్యతో తయారు చేయబడిన ఆ బరువుకు పేరే కాడి. సాధారణముగా కాడిలో భారము ఉండదు. కాని దానికి అనుసంధానించబడియుంటుంది. బండి యొక్క భారమే కఠిణముగా ఉంటుంది. కాబట్టి రెండు ఎద్దులు ఉండినట్లయితేనే, బండిని సులభముగా లాగుటకు అవుతుంది. దీనికి వేరుగా ఒక ఎద్దు మీద, ఒక గాడిద మీద కలిపి కాడిని వేసినట్లయితే, ఆ బండియొక్క పరిస్థితి ఏ విధముగా ఉంటుంది అని కొంచెం ఆలోచించి చూడండి. రెండు జంతువుల యొక్క శక్తి, ఆహారము అలవాట్లు, నడిచే విధము వంటివి పూర్తిగా వేరగును కదా! ఇటువంటి క్రైస్తవ వివాహ జీవితములో ఒక విశ్వాసి ఇతర అవిశ్వాసితో బంధము కుదుర్చుకొనకూడదు అని లేఖనము చెప్పుచున్నది.

నేడు అనేక యవ్వనస్థులు నాగరికము అనే పేరులో కలిసి చదువుకొనే / లేదా కలిసి ఉద్యోగము చేసే వ్యతిరేకలింగముతో ఒకటిగా ప్రయాణించుట, ఎక్కువగా సంభాషించుట, అడిగినట్లయితే స్నేహితులు అని చెప్పుట తరువాతి రోజులలో వివాహము చేసుకొనుట సర్వసాధారణమైన విషయమైపోయినది. ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ విధము, జీవించే అలవాట్లు వంటివాటిని మార్పుచెందునప్పుడు జీవితము శ్రమగా మారిపోవుచున్నది. కొన్ని విషయములు అనుసరించవచ్చును. కాని దేవుని మ్రొక్కుట, మందిరవిషయములు వంటివాటివి మార్పుచెందునప్పుడు, అది ఆ వ్యక్తిని, ఆ కుటుంబమును ప్రభావితము చేయుట మాత్రమే

కాకుండా, దానిని దాటుకొని వారిని సృజించిన దేవుడిని కూడ ప్రభావితము చేయుచున్నది. తన పిల్లలను తనను మాత్రము అనుసరించుటనే దేవుడు కోరుచున్నాడు.



ఘణపరచబడవలసినటువంటి వాటికి తన పిల్ల గొప్పతనమును ఇచ్చుటను ఆయన అంగీకరించడు. మనుష్యుల యొక్క శత్రత్వమును సంపాదిస్తేనే కాపాడుకొనుటకు జీవితము కలుగుచున్నది. ఆకాశమును, భూమిని అందులోని సమస్తమును సృజించిన దేవుడితో శత్రువుగా చేసుకొని ఇతర కాడిలో బంధించబడినట్లయితే, దాని తరువాత మంచి జీవితము అని తలంచుటకు ఏమి ఉన్నది?

## ఒప్పంద వివాహములు

ఒక యవ్వనస్థుడు తన యొక్క వయస్సు మళ్ళిన తల్లిగారిని చూసుకొనుటకు తన ఇంటికి ఒక అమ్మాయి అవసరము, కాబట్టి తాను ఒప్పంద వివాహమును చేసుకొనుచున్నట్లును, తన యొక్క తల్లిగారి కాలము తరువాత తనకు ఎవ్వరు అవసరము లేదు. కాబట్టి ఎప్పుడు అవసరమైనను ఆ బంధమును తెంపివేసుకొంటాను అని గర్వంగా చెప్పుచున్నాడు.

వివాహమప్పుడు దంపతులు పొందుకొనే చట్టప్రకారమైన హక్కును పొందుకొనుటను నియంత్రించునట్లు ఒప్పంద వివాహములు చేయబడుచున్నది. ఆస్తి పంపకమును నియంత్రించే చట్టాములు, పెన్షన్ ఫలితములు, చేర్చిపెట్టబడినవి వంటివి మరియు జీవనాంశం పొందుకొనుటకొరకైన హక్కు వంటి పలు సాధారణ వివాహ చట్టములను చెరిపివేయుటకు దంపతులు వ్రాత పూర్వక వివాహము ఒప్పందములో పాలుపంచుకొనియున్నారు.

## స్వలింగ వివాహములు

ఇది ఒకే లింగమునకు చెందిన ఇద్దరియొక్క వివాహము అవుతుంది. 2024వ సంవత్సరము పరిస్థితి చొప్పున స్వలింగ జంటలకు మధ్యలో వివాహము 36 దేశములలో చట్టప్రకారముగా అంగీకరించబడియున్నది. ఇది పూర్తిగా లేఖనముగా వ్యతిరేకమైనది. ప్రజలు దేవుడిని ఎరిగి ఆయనను దేవుడని మహిమపరచుటలేదు. నాశనము లేని దేవునియొక్క మహిమను నాశనకరమైనవాటికి సమపరచారు. సృష్టికర్తను వేడుకొని చెవియొగ్గకుండా సృష్టిని మ్రొక్కుకొని సేవించారు.

దీనినిమిత్తము దేవుడు వారిని అపఖ్యాతికరమైన కోరిక రోగములకు అప్పగించారు. అలాగే పురుషులు, స్త్రీలు స్వభావరీత్యా అనుభవించకుండా, ఒకరిమీద ఒకరు విరక్తిచెందారు, పురుషునితో పురుషుడు అవలక్షణమైనదానిని జరిపించి తమ తప్పిదమునకు తగిన ఫలమును తమలో పొందుకొన్నారు అని లేఖనము చెప్పుచున్నది (రోమా 1:20-32).

**ప్రియమైన దేవుని పిల్లలారా, ఆదియందు దేవుడు ఏర్పరచిన వివాహ నిబంధన, నిజమైన దేవుని సమాధానమును, సంపూర్ణ ఆశీర్వాదమును ఇచ్చేది. దేవుని ద్వారా ఏర్పరచబడిన ఈ వివాహ నిబంధనను దంపతులు తెలుసుకొని సంతోషముగా జీవించుటను ఇష్టపడని శత్రువైనవాడు దేవునికి ఇష్టములేని పలురకాలైన వివాహ విషయములను ఏర్పరచి ప్రజలను దృష్టిమరల్చుడానికి ప్రయత్నించుచున్నాడు, దేవుని యొక్క పిల్లలు దీనిని గ్రహించి, శ్రద్ధతో దేవుడు ఏర్పరచిన వివాహ నిబంధనను సరిగ్గా తెలుసుకొన్న సంతతి, సంతతికి ఆశీర్వాదమును ధృఢపరచుదురుగాక.**

నిసుయిన్ బెరిత్ ప్రారంభమగును...

# చెయ్యి అందించిన చదువు?





**యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభములు! ఏదైన సాధించాలి అనే తలంపు అందరి వద్దను ఉంటుంది. ఈ తలంపు మాత్రమే ఉండే అందరు సాధించుటకు అవ్వదు. ఏమి జరిగినను దానిని సవాళుగా స్వీకరించి ప్రతిరోజు కఠిణముగా శ్రమించేవారే సాధించుటకు అవుతుంది. అలా కఠిణముగా శ్రమించి సాధించిన సాధకునియొక్క జీవిత ప్రయాణమును చూద్దాం.**

జయ్ సెలద్రి హిమాచల్ ప్రదేశములో ఒక కుగ్రామములో వ్యవసాయ కుటుంబములో జన్మించినవారు. విద్యుత్తు, త్రాగునీరు వంటి కనీస వసతులు లేకుండా ఎదిగినవారు. ప్రతిరోజు పాఠశాలకు నాలుగు కిలో మీటర్ నడిచి వెళ్ళి వచ్చేవారు. ఇంట్లో సరైన విద్యుత్తు లేనందువలన పాఠశాలలో కూర్చొని అన్ని పాఠాలను నేర్చుకొని ఇంటికి వచ్చేవారు. కఠిణముగా శ్రమించి పాఠశాల చదువును ముగించిన తరువాత, ఆయన ఇండియా సాంకేతిక సంస్థ (IIT) వారణాశిలో స్థలమును సంపాదించి, అక్కడా తనయొక్క దొత్యపరమైన చదువును చదివారు. మొట్టమొదటి సారిగా 20వ వయస్సులో అమెరికా వెళ్ళి అక్కడే దొత్యపరమైన మరియు నిర్వహణలో మాస్టర్స్ పట్టాను పొందుకున్నారు. చదువును చదివిన వెంటనే, సెలద్రి తన యొక్క వ్యాపార ప్రయాణమును IBM, Unisys, మరియు IQ Software వంటి సంస్థలలో ప్రారంభించారు. ఇరువది సంవత్సరములు పారిశ్రామిక అనుభవమును పొందుకొనిన ఆయన మరియు ఆయన భార్య జ్యోతి, తమ యొక్క పెట్టుబడులను వినియోగించి 1996-వ సంవత్సరములో మొదటి start-upఅయినటువంటి SecureITను ప్రారంభించారు. తరువాత ఆయన ఆ యొక్క CoreHarbor, CipherTrust, మరియు AirDefense వంటి పలు సంస్థలను ప్రారంభించి, సైబర్ భద్రతను రూపొందించే తన యొక్క భర్త ఇంకా ఒక మెట్టు దగ్గరకు వెళ్ళారు.




2008-వ సంవత్సరములో సెలద్రి Zscaler అనే సంస్థను ప్రారంభించి అంతర్జాల భద్రతలో విప్లవాని ఏర్పరచారు. Cloud security solutions తో Zscaler 5,000-కన్నా ఎక్కువైన వినియోగదారులను ఆకర్షించుటతోపాటు, 2,600-కన్నా ఎక్కువైన ఉద్యోగస్థులను ప్రపంచస్థాయిలో ఉద్యోగవకాశములతో జతపరచుకొనియున్నది. Nasdaq షేర్ మార్కెటులో $15 బిలియన్ విలువకలిగిన Zscaler సంస్థ సెలద్రియొక్క ముందుజాగ్రత్త ప్రణాళికలు మరియు నాయకత్వమును ప్రతిఫలించుచున్నది.

సెలద్రియొక్క వ్యాపారము విజయములు ఆయనను ప్రపంచములో ఐశ్వర్యవంతులలో ఒకరిగా హెచ్చించిన. 2020-వ సంవత్సరములో ఆయన అమెరికాలో ఐశ్వర్యవంతుడు 400 మంది జాబితాలో 85వ స్థానమును పొందుకొన్నారు. 2021-వ సంవత్సరములో, ఇండియా యొక్క తొమ్మిదవ ఐశ్వర్యవంతునిగా, సుమారు రూ.70,392 కోట్లు (సుమారు $5.9 బిలియన్) నికర విలువతో, ఆయనకు అంగీకారము లభించినది.

స్నేహితుల్లారా, జయ్ సెలద్రియొక్క జీవిత ప్రయాణము గురించి నేర్చుకొనుచున్న విషయము విద్య మరియు కఠిణ శ్రమ, చదివే కాలములో బాగా చదవండి. మీ యొక్క లక్ష్యమును పొందుకొనుటకు శ్రమించండి. ఏకాగ్రత్తను ఎల్లప్పుడు చెదరనివ్వకండి. సైలద్రి యొక్క విజయ ప్రయాణమును చదువుటకు సులభముగా ఉండవచ్చును. కాని ఆయన విజయమును పొందుకొనుటకు పెట్టిన ప్రతి అడుగు కఠిణమైనవి. ఇంకా శ్రమించండి, మీరు కూడ ఒకరోజు సాధకునిగా మారగలరు.